## గోశాల నిర్మాణము

1. రూ. 5,000-00 శ్రీ వై. శేషగిరిరావు గారు, శ్రీమతి మనోరమ గారు, కాకినాడ.
2. రూ. 5,116-00 శ్రీ వెంకట సత్యనారాయణరాజు గారు, విశాఖపట్నం.
3. రూ. 10,000-00 శ్రీమతి ఎ. ప్రభావతి గారి సత్సంగ సభ్యులు, కాకినాడ.
4. రూ. 25,000-00 శ్రీమతి గెద్దం కృష్ణవేణి గారు, పాయకరావుపేట, వీరి భర్తగారు కీ॥శే॥ శ్రీ సన్యాసిరావు గారి జ్ఞాపకార్థం
5. రూ. 10,000-00 శ్రీ కుసుమంచి రామేశ్వరరావు గారు, తుని
6. రూ. 10,000-00 శ్రీ రామచంద్రరాజు గారు, జిన్నూరు
7. రూ. 10,000-00 శ్రీమతి సూరాబత్తుల ఆదిలక్ష్మి గారు, రాజమండ్రి
8. రూ. 5,001-00 శ్రీ కె. పాండురంగ గారు, శ్రీమతి జయలక్ష్మి గారు, శ్రీ శాంతి ఆశ్రమం
9. రూ. 50,000-00 శ్రీమతి రాధ గారు & శ్రీ కపిల్ గారు, హైదరాబాద్
10. రూ. 11,116-00 శ్రీ పి. ఆంజనేయరాజు గారు, విశాఖపట్నం

## గో గ్రాసం నిమిత్తం విరాళము

1. రూ. 2,000-00 శ్రీ సామంతకపూడి కృష్ణంరాజు గారు, శ్రీమతి అన్నపూర్ణ గార్లు, వీరి కుమార్లు శ్రీ సామంతకపూడి నితీష్, శ్రీమతి శిరీష గార్లు (శ్రీమతి పి. సూర్యకాంతం గారి మనుమరాలు, శ్రీ శాంతి ఆశ్రమం)
2. రూ. 2,000-00 శ్రీమతి నడింపల్లి వెంకట సత్యవతి గారు, D/o. పి. సూర్యాకాంతం గారు, శాంతి ఆశ్రమం, వీరి భర్త కీ॥శే॥ శ్రీ నడింపల్లి సోమరాజు గారి జ్ఞాపకార్థం
3. ఒక ట్రాక్టరు గడ్డి శ్రీ కడిమిశెట్టి అమ్మిరెడ్డి గారు, ఎ.పి.మల్లవరం ఒక ట్రాక్టరు గడ్డి ఉచితంగా ఇవ్వడమైనది.

## విద్యార్థుల సంక్షేమము

1. రూ. 5,001-00 డా॥ శ్రీ సి. కేశవరావు గారు, కాకినాడ
2. రూ. 2,000-00 శ్రీమతి పుప్పాల శ్రీగౌరి గారు, హైదరాబాద్ ఎలిమెంటరీ స్కూల్ ఉపాధ్యాయుని జీతము నిమిత్తం
3. రూ. 2,000-00 శ్రీమతి పుప్పాల శ్రీగౌరి గారు, హైదరాబాద్ ఎలిమెంటరీ స్కూల్ ఉపాధ్యాయుని జీతము నిమిత్తం

## విద్యానిధి

1. రూ. 2,00,000-00 డా॥ వి. సంపత్ కుమార్ గారు, విజయనగరం శాంతి గురుకుల అప్పర్ ప్రైమరీ స్కూలు, విశాఖపట్నం వారికి
2. రూ. 2,00,000-00 శ్రీమతి వడ్డాది సంతోష్ గారు, W/o. డా॥ వి. సంపత్ కుమార్ గారు విజయనగరం, శాంతి గురుకుల అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యానిధి నిమిత్తం

## గోదానము

1. రూ. 30,000-00 శ్రీ పి. రఘు మురళి గారు, హైదరాబాద్

## సోలార్ సిస్టమ్

1. రూ. 1,30,000-00 శ్రీ వై.యల్. సూర్యనారాయణ గారు, విశాఖపట్నం
2. రూ. 1,30,000-00 శ్రీ వై. వెంకటరమణ గారు, విశాఖపట్నం.

●



ఓం

# శాంతి

విశ్వమానవ సౌభ్రాతృత్వ శాంతి సందేశ ఆధ్యాత్మిక మాసపత్రిక

స్థాపకులు : పరమపూజ్య శ్రీ స్వామి ఓంకార్‌జీ మహరాజ్

గౌరవ సంపాదకులు : స్వామిని వినమ్రానంద

సంపుటి : 93 డిసెంబరు - 2017 సంచిక : 12

## విషయసూచిక

పేజి నెం.


1. ప్రార్థన - ప్రజాపతి హంసగుహ్య స్తోత్రం 02
2. ధ్యానము - శ్రీ సద్గురు మళయాళస్వామి 04
3. రక్తము - స్వామి ఓంకార్ 05
4. ధ్యానము - స్వామి ఓంకార్, అనువాదం : స్వామి తత్త్వవిదానంద 07
5. గృహస్థ జీవితం - భగవత్సాక్షాత్కారం - స్వామి రామతీర్థ 09
6. చిదంబర రహస్యం - స్వామి శివానంద 12
7. అహంకార లయమే నివృత్తి ధర్మసారం - స్వామి వివేకానంద 14
8. శ్రీకృష్ణ భక్తి ప్రధానమైన వ్రతము 18
9. శ్రీరామ గీత - వినతి 22
10. సంస్కృత దినోత్సవం - సిలువేరు సుదర్శన్ 24
11. విజ్ఞప్తి - గోశాల పునర్నిర్మాణము 26
12. వార్తలు - విరాళాలు 29


☛ ఈ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసముల యొక్క భావాలకు రచయిత్రి - రచయితలే బాధ్యులు కాని, సంపాదకులు కారు. - ఎడిటర్

*జీవిత సభ్యత్వం (12 సం॥) : రూ. 1000/-* *సాలుసరి చందా : రూ. 100/-*

# ప్రార్థన

## (ప్రజాపతి హంసగుహ్యా స్తోత్రము)

**(భాగవతం 6వ స్కం.)**

**భగవంతుని నిరంతరము ప్రార్థించేవానికి,<br>ఆయన అనుగ్రహం వలన ప్రేమ, భక్తి లభిస్తుంది.**

**ప్రజాపతిరువాచ ।<br>నమః పరాయావితథానుభూతయే గుణత్రయాభాసనిమిత్తబంధవే ।<br>అదృష్టధామ్నే గుణతత్త్వబుద్ధిభిః నివృత్తమానాయ దధే స్వయంభువే ॥**

పరమేశ్వరుని అమోఘమగు చైతన్యశక్తినుండియే త్రిగుణాత్మికయగు మాయ ప్రకట మైనది. త్రిగుణకార్యమగు దేహేంద్రియ మనస్సంఘాతమునందు ఆ చైతన్యము యొక్క ప్రతిఫలనమే జీవుడు. ఈ విధముగా ఆ పరమేశ్వరుడే మాయాశక్తికి, జీవులకు నియామకు డగుచున్నాడు. త్రిగుణాకార్యమగు జగత్తునందు సత్యత్వబుద్ధి గలవారు ఆయన స్వరూపమును తెలియలేరు. ఆయన ప్రత్యక్షాది ప్రమాణములకు గోచరము కాదు. స్వయంప్రకాశ స్వరూపుడగు అట్టి పరమేశ్వరుని కొరకు నమస్కరించుచున్నాను.

**న యస్య సఖ్యం పురుషోఽవైతి సఖ్యుః సఖా వసన్ సంవసతః పురేఽస్మిన్ ।<br>గుణో యథా గుణినో వ్యక్తదృష్టేః తస్మై మహేశాయ నమస్కరోమి ॥**

జీవేశ్వరులు సర్వకాల మిత్రులు. నగరమనదగిన ఈ దేహము నందు జీవునితో బాటుగా మిత్రుడగు ఈశ్వరుడు కూడ సర్వజగత్సాక్షియై కలిసి నివసించుచున్నాడు. కాని, జీవుడు తన మిత్రుని గుర్తించ లేకున్నాడు. శబ్ధము మొదలగు విషయములు చెవి మొదలగు ఇంద్రియములచే ప్రకాశింపజేయబడునే గాని, ఆ ఇంద్రియములను ఈ విషయములు ప్రకా శింపజేయలేవు. అదే విధంగా, జీవుడు నిత్యదృక్-స్వరూపుడగు ఈశ్వరుని తన జ్ఞానములో విషయముగా చేయలేడు. అట్టి సర్వేశ్వరునకు నేను నమస్కరించుచున్నాను.

**దేహోఽసవోఽక్షా మనవో భూతమాత్రా నాత్మానమన్యం చ విదుః పరం యత్ ।<br>సర్వం పుమాన్ వేద గుణాంశ్చ తజ్జ్ఞో న వేద సర్వజ్ఞమనంతమీడే ॥**

శరీరము, ప్రాణములు, ఇంద్రియములు, మనోవృత్తులు, ఆకాశము వాయువు అగ్ని జలము పృథివి అనే అయిదు స్థూలభూతములు, శబ్ధము స్పర్శ రూపము రసము గంధము



అనే అయిదు సూక్ష్మభూతములు ఇవన్నీ కలిసి ఒక సంఘాతము. ఈ సంఘాతమునకు ద్రష్టయగు జీవుడు ఈ సంఘాతమునకు అతీతుడై, వీటినన్నింటినీ మాత్రమే గాక, క్రమముగా సత్త్వరజస్తమోగుణకార్యములగు సుఖదుఃఖమోహములను కూడ తెలియుచున్నాడు. కాని, ఆ జీవుడు తనకంటె అతీతమైన దేశకాల పరిచ్ఛేద రహితమైన సర్వజ్ఞుడగు ఈశ్వరుని తన జ్ఞానములో విషయముగా చేయలేడు. అట్టి ఈశ్వరుని నేను స్తుతించుచున్నాను.

**యదోపరామో మనసో నామరూప- రూపస్య దృష్టస్మృతిసంప్రమోషాత్ ।<br>య ఈయతే కేవలయా స్వసంస్థయా హంసాయ తస్మై శుచిసద్మనే నమః ॥**

ఇంద్రియ వ్యాపారములను, మనవాది వ్యాపారములను కూడకట్టిబెట్టినప్పుడు, నామ రూపములను తెలుసుకుంటూ ఉండే మనస్సు తన స్వరూపమునందు విలీనమగును. అప్పుడు జీవుడు తన స్వరూపమగు అద్వితీయ-ఆత్మయందు నిలిచియుండును. ఈ విధముగా జీవుడు ఆ ఈశ్వరుని ఆత్మరూపముగా పొందగల్గును. ఆ విధముగా శుద్ధమగు అంతఃకరణములో ఆత్మరూపముగా ప్రకాశించే సర్వజ్ఞుడగు ఈశ్వరుని కొరకు నమస్కారము.

**మనీషిణోఽంతర్హృది సంనివేశితం స్వశక్తిభిర్నవభిశ్చ త్రివృద్భిః ।<br>వహ్నిం యథా దారుణి పాంచదశ్యం మనీషయా నిష్కర్షంతి గూఢమ్ ॥**

అవ్యక్తము, మహత్తు (బుద్ధిశక్తి), అహంకారము, మనస్సు, అయిదు సూక్ష్మభూతములు వెరసి ఈ తొమ్మిది పరమేశ్వరుని శక్తులగు సత్త్వరజస్తమోగుణముల కార్యములు. వీటితో ఈశ్వరుడు మానవుని హృదయములోపల గూఢముగా స్థిరముగా నున్నాడు. కట్టెయందు దాగియున్న అలౌకికమగు అగ్నిని వేదవేత్తలు పదిహేను సామిధేనీ మంత్రములను పఠిస్తూ మథించి ప్రకటము చేసెదరు. అదే విధముగా మనోనిగ్రహమునభ్యసించే మహాత్ములు వివేక పూర్ణమగు బుద్ధితో ఆ ఈశ్వరుని ఈ సంఘాతము నుండి వివేచించి, ఆత్మరూపముగా దర్శించెదరు.

**స వై మమాశేషవిశేషమాయానిషేధనిర్వాణసుఖానుభూతిః ।<br>స సర్వనామా స చ విశ్వరూపః ప్రసీదతామనిరుక్తాత్మశక్తిః ॥**

సకల భేదములతో గూడిన మాయాకార్యమగు జగత్తును నిషేధించగా దుఃఖ స్పర్శ లేకుండగా నా హృదయములో ప్రకటమయ్యే ఆనందానుభవమే ఆ ఈశ్వరుడు. ఈ జగత్తులోని సకల నామరూపములు ఆయనయే. అనిర్వచనీయ మాయాశక్తి గల ఆయన నాపై ప్రసన్నుడగు గాక !

# ధ్యానము

## (శ్రీ సద్గురు మళయాళస్వామి గ్రంథావళి నుండి)

**నిష్కాపట్యముతో ధ్యానాన్ని అనుష్టించిన,**
**ఆయన అనంత కారుణ్యాన్ని పొందగలవు.**

**ఓమిత్యేకాక్షరాత్సత్యా త్పరస్మాద్బ్రహ్మ తత్పరమ్ ।**
**అనంతమవ్యయం విద్ధి సర్వశాస్త్ర మిదం మతమ్ ॥**

సత్యస్వరూపము, పరస్వరూమునైన ఓం అనెడి యేకాక్షరము వలననే అన్నింటి కంటెను పరమైన బ్రహ్మను తెలిసికొనవలయును. ఈ యోంకారమనంతము, అవ్యయమనియు ఇదియే సర్వశాస్త్రసారమనియు తెలిసికొనవలయును.

**స్మరణాత్కీర్తనా ద్వాపి శ్రవణా చ్చ జపాదపి ।**
**బ్రహ్మ తత్ప్రాప్యతే నిత్యమోమిత్యేతత్పరాయణమ్ ॥**

ఓంకారమును స్మరించుచుండుట వలనను, కీర్తించుచుండుట వలనను, వినుచుండుట వలనను, జపము చేయుచుండుట వలనను ఓంకారమే గొప్ప స్థానముగా గల యా పరబ్రహ్మము లభించుచున్నది.

**ఓంకారా జ్జాయతే విశ్వ మోంకారేణైవ వ్వర్ధతే ।**
**ఓంకారే లయమాప్నోతీ త్యోంకారో బ్రహ్మసంజ్ఞకః ॥**

ఈ ప్రపంచమంతయు ఓంకారము వలన బుట్టుచున్నది. ఓంకారము చేతనే వృద్ధిని బొందుచున్నది. ఓంకారము నందే లయించుచున్నది. కావున ఓంకారమే బ్రహ్మమను పేరు గలది.

**యుంజీత ప్రణవే చేతః ప్రణవో బ్రహ్మ నిర్భయమ్ ।**
**ప్రణవే నిత్యయు క్తస్య న భయం విద్యతే క్వచిత్ ॥**

ప్రణవము నందు చిత్తమును లగ్నము చేయువలయును. ప్రణవమే నిర్భయమైన బ్రహ్మము. ప్రణవమునందు నిత్యమును లగ్నమైన చిత్తము గలవానికి భయము దేని వలనను ఉండదు.



# రక్తము

- స్వామి ఓంకార్

**విరోధులను కూడ ప్రేమించుము, అప్పడే నీకు శాంతి లభిస్తుంది.**

రక్తమంతయు, యెవ్వరిదైనను, యెట్లుగానున్నను, రక్తము గూడ, మూడు విధములుగా విభజింపబడియుండెనని, పరిశోధకులైన వైద్యవేత్తలు జెప్పుచుండిరి. మానవులలో ఈ రక్తము మూడు గ్రూప్స్. గ్రూప్స్ సంపుటములో ఏదో ఒక సంపుటికి గ్రూపుకి చెందియుండునట.

**⇨ 'A' Group ⇨ 'B' Group ⇨ 'O' Group**

ఈ సమ్మేళన, విభజన గుణములను బట్టి స్వభావముననుసరించి ఏర్పడియును. చట్టమును గూడ, నిపుణులైన వైద్యులే వారి పరిశోధనలచే జెప్పవలసియున్నది.

తామస, రాజస, సాత్విక గుణములననుసరించి, రక్తము గూడ, ఆయా వేరు వేరు గ్రూపులను చేరియుండునేమో అనెడి, హంశమును యోగశాస్త్రజ్ఞులు నిర్ణయించవలసిన సత్యము.

'ఏ' గ్రూపు రక్తము కొందరికి పనికివచ్చునట.

'బి' గ్రూపుదెవ్వరికి పనికిరాదట.

'ఓ' గ్రూపు రక్తము అందరికీ పనికి వచ్చునట. (యూనివర్శల్ బ్లడ్) దీనినే విశ్వ రక్తమనెడి పేరుతో గూడ వాడెదరట. మొన్న నేను ఒక సందర్భములో కె.జి.హాస్పటల్‌లో రక్తమును దుర్భినీయంత్రము ద్వారా పరీక్ష చేయించగా, అది "ఓ" గ్రూపుకు చెందియున్నదన్న విశ్వజనీయమైన, అందరకూ పనికివచ్చెడి గ్రూపుకు చెందియున్నదని వినుటకెంతయో ఆనందించితిని.

దయామయుడైన, సర్వాంతర్యామియైన ఆ దైవమునకు ధన్యవాదములు. ఈ శరీరము, మనస్సే గాక, యిందువున్న రక్తము గూడ అందరకూ పనికివచ్చెడి గ్రూపుకు చెందియున్నందుకు ఆ కృపామయునకు ధన్యవాదములు.

ముఖ్యముగా రక్తము క్రోధముచే విషముగా మారునని శాస్త్రజ్ఞులు, నిపుణులైన వైద్యవేత్తలు మరల మరల నొక్కి వక్కాణించియుండిరి. ఈ మధ్యనొక చదువరియైన తత్వ విచారణ జేయుచున్న ఒక భక్తుడు, తాను పెద్ద జబ్బుతో బాధపడుచుండియు రౌద్రాకారమున దాల్చి లోకమునంతను భస్మము జేయుదునన్నట్లు, కండ్లను చింత నిప్పులువలె జేసి, కేకలు

వేయనారంభించెను. అట్టి స్థితిలో అతని రక్తమెంత విషముగా మారియుండునోనని విచారించితిని. ప్రప్రథమమున అతనికి పెద్ద జబ్బు వచ్చుటకు ఏ చెడు రక్తము కారణమైయున్నదో తెలిసికొనియైనను అతని మనస్సు కోపతాపములకిచ్చి అధోగతి పాలవుచుండుట చాలా విచారకరము గదా! మరొక తత్వ విచారణ చేయుచున్న చదువరులు, విజ్ఞానవంతులైన దంపతులు గలరు. పాపము వారిద్దరూ గూడ క్షయ వ్యాధిచే బాధపడుచుండిరి. ఈ అవస్థలో అందరిలో దైవమును గాంచుచు, ప్రేమతో నిండియుండుటకు బదులు తమలో వున్న చెడ్డనే, అందరిలో గాంచుచు, వారి జుట్లు, వీరి జుట్లు ముడిపెట్టుచూ శాంతిగా జీవించెడి వారి కొంపలు అంటించుచు, అమాయకుల మీద కల్లలు, కల్పనలు కట్టుచూ, పన్నుచూ ఇతరుల అవస్థలు జూచి, వారు పోరాడుచుండ. వీరు జూచి, ఆనందించుచుందురు. వీరి రక్తమొటులుండునో ఏ గ్రూపుకు చెందియుండునో మీరే ఆలోచించాలి. మరొక భక్తుడు నిత్యము వేదపారాయణ జేయుచూ, తన్ను నిందించినవాని మ్రింగి వేయుటకు, పరాభవము గల్గించుటకు అహర్నిశములు తిండి, నిద్ర మాని, కక్ష, క్రోధముతో నిండి తదేక దృష్టితో జీవించుచుండెను. ఇట్టివారు లెక్కకు మీరి, మనకు అన్నివైపులనూ గానవచ్చుచునే యుండిరి. ఇప్పుడు మనము తెలుసుకొనవలసిన ముఖ్య విషయము కోపతాపములు. క్రోధముచే, కక్షచే, రక్తము విషముగా మారును. ఒక తల్లి, తన బిడ్డకు పాలు నిచ్చును. క్రోధావేశముతో, అరవనారంభించెనట! కొంత తడవునకు ఆమె పాలు త్రాగుచున్న బిడ్డ చనిపోయెను. అప్పుడు వైద్యులు ఆ బిడ్డను పరీక్షించగా విషపూరితమైన తల్లి పాలు త్రాగుటచే చనిపోయెనని రక్తము పరిశీలించి జెప్పిరి.

అందుచేతనే క్రైస్టు ప్రభువు మొదలైన శాంతిదూతలు నీ విరోధులను ప్రేమించుమనియు, అపకారము జేసినవారికి వుపకారము జేయుమనియు, ఎడమ దవడను కొడితే, కుడి దవడ అర్పించమనియు, నీ చొక్కా అడిగిన, కోటు గూడ యిమ్మనియు ప్రేమయే దైవమని వక్కాణించియుండిరి.

ప్రియమైన పాఠులారా, మార్పులతో నిండియున్న ప్రపంచములో మానావమానములు నిందాస్థుతులు సుఖదుఃఖములతో మిశ్రమైయున్న యీ సృష్టిలో మనకు గూడ పరీక్షలు, కఠిన పరీక్షలు రాక మానవు. ఎన్ని పరీక్షలు వచ్చిననూ చివరకు శరీరములు శిలువ మీద కొరత వేయబడినను హింసించెడివారి మేలు కోరుచూ తాను రక్తమునందెంత మాత్రము, మార్పుగలుగనీయకుండ ప్రేమతో జీవించెడివారి జీవితములే ధన్యవంతములు.

**సర్వేజనా స్సుఖినోభవంతు !**

**ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః**



# ధ్యానము

**ఆంగ్లమూలం : స్వామి ఓంకార్ అనువాదం : స్వామి తత్త్వవిదానంద సరస్వతి**

## మిత్రుడు లేడు, శత్రువు లేడు, అందరూ నాకు ప్రియమైన ఒకే ఆత్మ.

*(గత సంచిక తరువాత...)*

సకల జగత్తు యొక్క ఊపిరియందు ఉంటూ నేను ఊపిరి పీలుస్తున్నాను అని తలపోయుట! ఆహా! ఈ దైవత్వము నిండిన మాటలు ఎంత సత్యములో! అవి ఎంతటి శక్తితో నిండి యున్నవో! సకల ప్రాణుల జీవశక్తి నేనే! నేను అందరితో ఒక్కడిని, అందరి ద్వారా మరియు అందరి కొరకు ఒక్కడిని. ఆహా! దీవెనలతో నిండిన సంకల్పము! అట్టిచో నన్ను నానుండి ఎవరు విడదీయగలరు? నన్ను ఖండితము చేయగలరా? ఏకత్వము తనయందు తాను విడదీయబడగలదా? లేక, ఏకత్వమునందు భేదము ఉండగల్గునా? గొప్ప అద్వయ-ఆత్మను రెండుగా చేయుట సంభవమేనా? బహుశః ఆ రెండు ముక్కలలో ఒక ముక్క రెండవదాని అర్ధాంగి[1] అగునేమో? అయితే, అది యెప్పటికైనా యథార్ధమైన విభజన యగునా? ఆ ద్వైతము మళ్లా అద్వైతము, మరింత గట్టిగా అతుకుకొని ప్రజ్వరిల్లే అద్వైతము అయిపోవును. ఈ అద్వైతము నందు ప్రేమ నిండియుండును. నేను నా మరీ మంచిది మరియు మరీ మధురమగు అర్ధాంగమును ఏ కారణముచేతనైనా ఎక్కువ గాని, తక్కువ గాని ప్రేమించగల్గుదునా? స్వస్థచిత్తము (విచక్షణ) గల జీవము ఏదైనా తనదైన ఆత్మనే ద్వేషించెనా? అసంభవము, ఎన్నటికీ సంభవము కాదు.

కాబట్టి మీ హృదయపు లోతులలో ఈ విధంగా చెప్పుకోండి: నాకు అత్యంత ప్రేమ పాత్రమైన ఓ ఆత్మా! నన్ను నిందించేవారు, శత్రువులు మరియు మిత్రుల రూపములో నీవే ఉన్నావు. ఒకే ఆత్మ ఈ తప్పు పేర్లతో పిలువబడుతోంది. నా యథార్ధ స్వరూపము నందు మిత్రుడు లేడు, శత్రువు లేడు. అందరు నాకు ప్రియమైన ఒకే ఒక ఆత్మయే. అయ్యా! నాకు మీకు బేధమే లేదని తెలుసుకోండి. శాశ్వతకాలము నాకు మీతో ఏకత్వము అనుభూతికి వచ్చుగాక! నా సోదరులారా! సోదరీమణులారా! మీరు నా ఆత్మయే! నేను మీ ఆత్మయే! మనము ఒక్కటియే, ఏ నాడూ విడిపోలేదు! మనలను మన ఏకత్వము నుండి ఎవరు లేక ఏది విడదీయగలదు? మనల్ని కలిపినది దేవుడు, దైవీ చేతన! మానవుడు గాని, దేహాభిమానము గాని, అహంకారము గాని మనలను ముక్కలుగా విడదీయకుండుగాక! మనము మన ఏకత్వము నందు జీవించాలి, ఏకత్వ-అనుభూతిని పొందాలి, మన ఏకత్వమును సాధించుకోవాలి. మనము ఏకత్వము నందు వృద్ధి జెందాలి. మనము భూలోక స్వర్గలోకముల శక్తులన్నింటినీ

**1 ఒకే పరమాత్మ శివశక్తుల రూపముగా ప్రకటమగుటను స్వామీజీ భావిస్తూ ఇట్లు చెప్పియుందురు.*

ఆ ఏకత్వమునందే వశము చేసుకోవాలి. ఓ ప్రియబాంధవులారా! ఇది మీకు ఆత్మ మంత్రము అగుగాక !

ఆహా! సర్వముతో మరియు సర్వము నందు ఏకత్వముతో మరియు సర్వమునందలి సర్వము అగు పరమాత్మతో విడదీయరాని అభేదము యొక్క అనుభూతిలోని పరమానందము! ఏ పదములు ఆ ఆనందమును వర్ణించగలవు! ఆహా! సర్వాత్మ భావము యొక్క జాజ్వల్యమానమైన ప్రేమయొక్క సర్వాతిశాయియగు మహిమ! ప్రేమయొక్క భాషను మినహాయిస్తే, ఆ మహిమను ఏ భాష వర్ణించగలదు![1] ఆహా! అల్పమైన అహంకారమునకు, అల్పమైన నేను- భావనకు సిలువ వేసి, సర్వాత్మను లేదా విశ్వాత్మను గొప్పగా స్తుతించుట అనే స్ఫూర్తిప్రదమగు ఆలోచనయే మహోన్నతమగు గాక! నేను-ను అవమానముల నుండి సిలువ వేయుట ద్వారా పరిచ్ఛేదములకు అతీతముగా పైకి తీసుకురాగల్గినచో, నేను మానవులందరినీ నా స్వరూపము లోనికి కొని తెచ్చెదను అనే గొప్ప వచనములను మరల తలపోయుడు. ఏమి గొప్ప ఆత్మ! ఏమి గొప్ప భావన! సిలువ యొక్క రహస్యము అదియే. ప్రాచీనమైన స్వస్తిక ముద్రకు, లేదా ఎప్పుడూ తిరుగుతూ ఉండే బ్రహ్మాండచక్రమునకు కూడ అంతరార్థము అదియే. అదియే గొప్ప ఆకర్షణకు మరియు ప్రకాశమునకు కేంద్రము. దానియందు సకలప్రాణుల తండ్రి అనియు, ఆ తండ్రి సర్వులను తనలోనికి ఆకర్షించుననియు మహోన్నత భావనలు (సిలువ ఇత్యాదుల రహస్యార్థము) గలవు. ఎప్పుడైతే మానవుడు ఈ సత్యమును ఆవిష్కరించుకొని, ఈ పరమసత్యముతో తన ఏకత్వమును సాక్షాత్కరించుకొనునో, అప్పుడు పరిచ్ఛిన్నమైన నేను- భావన ఇంకెంత మాత్రము ఉండదు. అట్టివానికి అనంతమైన నేను-భావన నిలిచియుండును. అల్పమైన మరియు విశిష్టమైన (ఫలానాగా వ్యవహరించే) **వ్యక్తి** సర్వమును మించి **సర్వాత్మ** లోనికి, **విశ్వాత్మ**లోనికి ఎదిగిపోవును.

మహాశూన్యము యొక్క వర్ణించ శక్యము కాని విస్తారము మరియు శాంతి, తరంగములు లేని సముద్రమును పోలియుండును. సంకల్పరహితమైన మానవమేధ, స్వయం ప్రకాశమైన దైవత్వమహిమ అనేవి అనుభవించదగ్గవే గాని, మాటలలో వర్ణించుట ఎన్నటికీ సంభవము కాదు. రంగుల కుంచెలతో చిత్రించుట గాని, మనస్సుతో ఊహించుటయైనా గాని సంభవము కాదు. అవి మానవుని తర్కమునకు మరియు భావనాశక్తికి అతీతములు. ఆహా! నేను వాటిని అనుభవిస్తున్నాను, నేను వాటి అనుభూతిని పొందుతున్నాను! కాని, వాటిని నేను నోటి మాటలలో చెప్పలేను! వాటికి అవి తప్ప వేరే భాష లేదు. వాటిని మనం లోపల గాఢముగా యెరగాలి, అనుభూతికి తెచ్చుకోవాలి. పొంగి పొరలుతున్న ఆనందముతో హృదయము కరిగి భాష్పములు ప్రవహించుగాక! నాయందు నేను ఇప్పుడు అట్టి ఆనంద భాష్పముల అనుభూతిని ఎంతో అధికముగా పొందుతున్నాను!

ఓమ్ శాంతిః శాంతిః శాంతిః, హరిః ఓమ్, తత్ సత్. ***(సశేషం...)***

**1 భాషకు అందనిది అని అభిప్రాయము. ప్రేమయైతే భాషకు అతీతము.*



# గృహస్థ జీవితం - భగవత్సాక్షాత్కారం

**- స్వామి రామతీర్థ**

## దివ్యత్త్వమును సందర్శించుము.

మన గృహ సంబంధాలు మనలను బాగుచేయగలవు. పాడు చేయగలవు. ఉపయోగ విధానంలో వున్నది. ఒక కత్తి డాక్టరు చేతిలో మేలు చేయును. మూర్ఖుల చేతిలో హాని చేయును. ఒక బుద్ధిమంతుడు కావాలని ఆవిశ్వాసిని ఇంటివద్ద పెట్టుకున్నాడు. కారణమేమిటని స్నేహితుడు అడిగెను. ఆధ్యాత్మిక సాధనలో అవిశ్వాసి వలన చాలా వృద్ధినొందగలమని బదులు చెప్పెను. ఈ సేవకునితో నిత్యం కుస్తీ పట్టవలసియుండుటచేత బలము చేకూరుచున్నదని చెప్పెను. గయ్యాళియగు భార్యలను సద్వినియోగము చేసికొని కొందరు భర్తలు మహాత్ములైనారు.

సూర్యుడు తన కుటుంబముయగు నవగ్రహములు, వాటి ఉపగ్రహములన్నింటిలో తన ప్రభావము చూపుచు ఉమ్మడిగా నున్నట్లు బుద్ధిమంతులు తమ సంసార జీవితమును సోపాన మెట్టుగా చేసికొని ఉన్నత ఆధ్యాత్మిక శిఖరమును అందుకొందురు. తమతోపాటు తమ కుటుంబీయులందరికి మోక్షానందమును ప్రాప్తింపచేయుదురు.

మొదట సంబంధికులతో ఐక్యత పొందు. మొదట నీ ఆప్తులతో ఏకీభావం పొందటం నేర్చుకో. నీ శ్రేయస్సే వారి శ్రేయస్సుగా, వారి శ్రేయస్సే నీ శ్రేయస్సుగా చూడు. ఈ రకంగా క్రమానుభావం పొందు. తరువాత నీ ఐఖ్యత పరకుటుంబాల పరిధికి కూడా అతిక్రమించనియ్యి. క్రమక్రమంగా ఈ రీతి వికాశ దృష్టి బూని సమస్త కుటుంబాలను నీ స్వశరీరంగా చేసుకో!. సమస్త శరీరాలు నీ శరీరంగా చూసుకోగలిగిన తర్వాత, నీ బ్రాహ్మైక్యత్వమును సాక్షాత్కరించుకోగలుగుతావు. అందరినీ నీతోకూడా తీసుకుపోగలుగుతావు.

అట్టి మహాత్మునితో సహచర్య జీవనం గడపటంచేత, అట్టి మహాత్ముని ప్రేమించుటచేత, అతనితో ఐక్యత్వానుభూతి పొందటంచేత, అతని యొక్క దివ్యత్వమును నీవు కూడా పొందగలవు. మానవుడు ఒక్కసారి ఒక మానవునితో ఐక్యతను గుర్తించి, అతనితో విలీనుడు కాగలిగినప్పుడు క్రమక్రమంగా సర్వులతో అతడు ఏకత్వానుభూతి పొందగలుగతాడు. ఈ ప్రపంచములోని ప్రేమంతా, ఒక అనివార్యమైన ప్రకృతి ధర్మముచేత నామ రూప వికారములతో బహిర్ముఖత లేని అంతర్గర్భిత పరమ సత్యంలోనికి, అంతరాత్మలోనికి అంతకంత ఎక్కువగా మనలను ముందుకు తరుమడము అనుభవములో మనము దర్శింపగలము. కొద్దిగానో,

గొప్పగానో, సమస్త మానవులు జీవితంలో చూస్తున్న విషయమే కదా ఇది !

స్థూల శరీరాల నుంచి సూక్ష్మానుభూతుల మీదికి నీవిప్పుడు అధిగమించావు. దీనికంటే ఉన్నత స్థితికి అధిగమించాలి. ఇక్కడ మన ప్రేమ కేంద్రం, ఉద్రేకం కాదు, భావం కాదు, మానసిక పవిత్రత కాదు, వస్తు స్వరూపం కాదు, సత్యాత్మనే, అంతరాత్మనే మనమిక్కడ చూస్తాము. ఈ స్థితికి ఒకసారి అధిగమించిన తర్వాత ఈ ప్రపంచ వస్తుజాలములన్నీ కేవలం చిత్రపటములుగా మారుతాయి.

కుటుంబీయులను బంధువులనే భావమును పరిత్యజించి భగవంతుడనే దృష్టితో చూడటమే సర్వసంగ పరిత్యాగం. భార్యయందలి భార్య దృష్టిని పరిత్యజించు. ఆమె యందలి సత్యాత్మను సందర్శించి శత్రువు నందు శత్రు భావనను పరిత్యజించు. మిత్రుని యందు మిత్ర దృష్టిని పరిత్యజించు. వారియందు దివ్యత్వమును సందర్శించు. స్వార్థ వ్యక్తిగత బంధాలను పరిత్యజించి, సమస్త మానవులలో పరబ్రహ్మత్వమును సందర్శించు.

భార్యాభర్తలు గృహస్థాశ్రమాన్ని ఇట్టి ధర్మదృష్టితో నడపాలని వేదశాస్త్రములు ఉపదేశి స్తున్నాయి. భర్త ధ్యానము చేయుచుండగా భార్య అతనిని తదేకంగా చూస్తూ ఆమె కూడా శరీరమును మరచి బ్రహ్మభావములో లీనమగును. తన శరీరమే భర్త శరీరముగా, భర్త ఆత్మే తన ఆత్మగా ఆమె సంభావించి సాక్షాత్కారము నొందును. ధ్యానం చేస్తున్నది భర్త కాదు. ఆమె ఆ ధ్యాన నిమగ్నమైనది. భర్త ధ్యానం ఆమె ధ్యానమే. ఇట్టి పరభావనతో సమస్త ప్రపంచము యొక్క ఆత్మ తానని ఆమె సాక్షాత్కారం పొందును. సీతారాములు ఇట్టి ఆదర్శ దాంపత్యమును జీవించిరి.

తన భర్త భగవంతుడు అనే దివ్యభావములను భార్య ప్రసరింపచేస్తున్నప్పుడు, ఆ దివ్య భావము భర్త యొక్క భగవదైక్య సాక్షాత్కారానికి సహాయం పడుతున్నది. అదే ప్రకారం భర్త బ్రహ్మానందం పొందినప్పుడు భార్య కూడా సహాయం పొందుచున్నది. ఎంత మహాద్భుతమైన ఐక్యత! వారిరువురి ఆత్మ లు ఐక్యమై ఒకే ఒక్క విశ్వాత్మగా పరిణమించినప్పుడు, తల్లి గర్భమున ప్రవేశించిన శిశువు దేవుని బిడ్డయగును. దేహదృష్టి లేని దివ్యాత్మ స్థితిలో కలిగిన బిడ్డకు తండ్రి యెవరని యడిగిన ఆమె ఏమి బదులు చెప్పును? దేవుడే తండ్రియని చెప్పును. అట్టి శిశువులు క్రీస్తు, కృష్ణుడు, బుద్ధుడు అగుదురు. నేడు కూడా మాతృమూర్తులు అట్టి తనయులను లోకమునకు ప్రసాదించగలరు.

భర్త మరణించాడని, ఏకైక పుత్రుడు చనిపోయాడని, భార్య మరణించిందని కొందరు ఒక మహాత్మునికి విన్నవించుకున్నారు. పోయినవారిని రక్షించుకొనుటకు వారి రూపాలను ధ్యానించి, మనస్సులో వారు స్పష్టముగా కనబడినప్పుడు, వారు సజీవంగా పుణ్యలోకాల్లో



ఉన్నారని, దైవరూపంగా వున్నారని, దేవుడు వారిలో ప్రకాశిస్తున్నాడని భావించినచో నీకును, వారికి కూడా మేలు కల్గును. ఆ రూపములను జూసి దుఃఖించినచో నీకునూ, వారికి కూడా విపరీతముగా పతనము కల్గునని ఆ మహాత్ముడు బదులు చెప్పెను.

సంసార జీవితంలో ఇతరుల అభిరుచులు ప్రకారం వర్తించి వారికి మనం ఆనందం చేకూరుస్తున్నామని ప్రజలు భ్రాంతి పడుచున్నారు. దీని వలన ఇరుపక్షములకు పతనము జరుగును. "నాకు ఏది ఆనందప్రదమో, నీకూ అది ఆనందప్రదమై తీరాలి" అన్నది ప్రకృతి యొక్క ధర్మం. నీకు నేను నిజమైన ఆనందమును చేకూరుస్తున్నట్లయితే, నాకూ ఆనందము కలిగి తీరాలి. అట్లు కాకవారిని వీరు, వీరిని వారు సంతోషపరచటానికి, ముఖప్రీతికి చేసే పనుల వలన కలిగే ఫలితం అసూయ, దుఃఖ తాపం ఒకరికొకరు ఆనందం చేకూర్చుకోవ టానికి స్వార్థ అహంకృతిని త్యాగం చెయ్యాలి. నీ స్నేహితుల్లోని యదార్థతత్వమును మాత్రమే నీవు గ్రహించాలె. నీ ఆత్మ బలము నీ భార్యలో ప్రతిబింబించునట్లు బాధ్యత నీపైయుంది. మీరు పరస్పర జ్ఞానదాతలు, ఆనంద దాతలు కావలెను. ఈ విధంగా తోటి వ్యక్తులకు ఆనందం చేకూర్చాలి. నిజమైన ఆనందము కరిగించు వస్తువులను నీవు నీ తోటి వ్యక్తులకు ఇవ్వవలసి యున్నది. పరస్పరంగా జ్ఞానమును బోధించుకొనలేని మహాపాపము చేసినవారే అగుదురు.

నీ గృహం ప్రేమకు గృహం కావాలి. ప్రేమకు హద్దు కాకూడదు. ప్రేమ కిరణాలు విశ్వవ్యాప్తం కావాలి. నీ భార్య నీ ప్రేమను గడ్డ కట్టించకూడదు. స్వార్థంతో నీ భార్యను పతనం చేస్తే నీవూ పతితుడువు అవుతావు. భార్య నీకు ప్రేమను బోధిస్తుంది. నీవా ప్రేమను విశ్వప్రేమగా మార్చాలి. లౌకిక ప్రేమను అఖండ ప్రేమగా, దైవ ప్రేమగా నీవు పరివర్తనం చేసి భార్యకు దివ్యజ్ఞానం ఇస్తూ తోడ్పడాలి.

ప్రియ పాఠకులారా! మరొక నిజమును గ్రహించండి. ఏ వస్తువునైనా మొదలు పెట్టినప్పుడు అది హృదయములో బాగా స్థాపితమగు వరకు మాత్రమే ఉండి, దాని మీద విశ్వాసము ముదరగానే, ఆ వస్తువు ఆకస్మికముగా విడదీయబడుతుంది. ఇది ప్రకృతి ధర్మం. ఏ శక్తీ ఈ ధర్మాన్ని నిరోధించలేదు. దీని నిగూడార్థమేమి? ఈ ప్రేమ వస్తువు వెనుకనే భాసిస్తున్న దివ్యత్వమును అందుకోవాలనియే ప్రకృతి మనకు బోధిస్తున్నది. నీలోని దివ్యత్వమును అందుకోలేనట్లయితే, నీవు శిక్షింపక తప్పదు, బాధపడక తప్పదు. భార్యాభర్తలు ఇరువురు కలిసి జ్ఞానాభ్యున్నతిని పొందాలి. ఆమె నీకు ప్రేమించడం బోధిస్తుంది, ఆ ప్రేమను దాచిపెట్టక సమస్త విశ్వవ్యాప్తం చెయ్యాలి.

# చిదంబర రహస్యము

**- స్వామి శివానంద**

## అన్ని మూర్తులలో ఇష్ట దైవమును గాంచుము.

శివుడు చిదంబరము నందు నిరాకారుడగు ఆకాశలింగముగా పూజింపబడను. మతము మరియు సంస్కృతికి చిదంబరమొక పురాతన కేంద్రమైయున్నది. చిదంబరము నందు శివుడు నటరాజరూపము నందు పూజింపబడును. దక్షిణదేశములోని ముఖ్యమైన పండుగలయందొకటి యగు మార్గశీర్షమాసమునందు వచ్చు ఆర్ద్ర దర్శనము ప్రతి సంవత్సరము చిదంబరము నందు జరుపబడును.

దేవాలయ అంతర్భాగమునందు "నృత్యసభ" యొకటి కలదు. కేంద్ర ఆలయమునకు ఎదురుగా చెక్కలతో అమర్చబడిన "కనకసభ"యనెడి ఎత్తైన బంగారు పైకప్పు కలదు. కేంద్ర దేవాలయమునందు నటరాజు విరాజమానుడై యుండును. కట్టుతో నిర్మింపబడిన ఈ భవనమొక ఆళ్ళతో చదును చేయబడిన స్థలమునందు నిలిచియున్నది. కాని దీనికి వెనుక బంగారు రేకుల కప్పుగల, నల్లని చలువరాళ్లతో నిర్మింపబడిన గది యొకటి కలదు. శివగంగ సరస్సున కెదురుగా ఒక వేయి స్తంభములుగల "రాజసభ" కలదు. ఇవి నల్లరాతి స్తంభములు. ఈ సరస్సు నందు స్నానమొనర్చిన వరువ చోళరాజు పవిత్రుడై, బంగారు వర్ణము కలవాడయ్యెను. శివాలయమునందున్న పంచప్రాకారములు శరీరములలోని పంచకోశములను సూచించును. కొన్ని దేవాలయములలోని మూడు ప్రాకారములు మానవుని శరీరత్రయమును సూచించును. గర్భగృహము, అర్ధమండపము, మహామండపము, స్నానమండపము, అలంకారమండపము, సభామండపములు శరీరములోని ఆరు ఆధారములను లేక షట్చక్రములను సూచించును.

**దర్శనోపనిషత్తు ఇట్లనుడువును :-** "చిదంబరము హృదయ మధ్యమునందున్నది. చిదంబరము విరాట్పురుషుని హృదయము". వెయ్యి స్తంభముల మండపము సహస్రారమును, లేక శిరస్సులోని సహస్రదళ పద్మమును సూచించును. శివగంగ సహస్రారములోని అమృత వాపిని సూచించును. జ్యోతిర్లింగము మఱియు శ్రీ గురుమూర్తి ఉన్న స్థలము విశుద్ధ చక్రమును సూచించును. తిరుచిత్తంబలం, లేక మహాసభ యందు బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, మహేశ్వరుడు మఱియు సదాశివునికి పంచపీఠములున్నవి. ఐదు సోపానములు పంచాక్షరములోని ఐదు అక్షరములను సూచించును మఱియు పరదా అవిద్య లేక ఆవరణమును సూచించును. తొంబడియారు కిటికీలు తొందియారు తత్త్వములను సూచించును. మధ్యభాగమునందున్న నాలుగు బంగారు స్థంభములు నాలుగు వేదములను సూచించును. వాటిని ఆవరించియున్న ఇరువది ఎనిమిది దారుస్థంభములు ఇరువది ఎనిమిది ఆగమములను సూచించును. స్థంభముల మధ్యయందున్న స్థలము శుద్ధవిద్యను సూచించును. ప్రణవపీఠమే నటరాజుకు ఆసనమై యున్నది.

వెనుక భాగమునందు "తిరుచిత్తంబల" మున్నది. ఇదియే చిదాకాశము లేక సుప్రసిద్ధ మగు "చిదంబర రహస్యము" గర్భగృహము నందు శివకామి సుందరి లేక పరాశక్తికి ఆసనమున్నది. రహస్యము నిష్కళము. ఆనంద నటరాజమూర్తి సకళుడు.

బ్రహ్మ తూర్పు దిశయందుండును. విష్ణువు దక్షిణదిశయందుండును. ఉత్తర దిశ యందు భైరవుడు లేక సంహారరుద్రుడుండును. శిఖరమునందు తొమ్మిది కలశములుండును. ఇవి నవశక్తులను సూచించును. శిఖరములోని అరువదినాలుగు దారుమూలములు ఆరువది నాలుగు విద్యలను, లేక కళలను సూచించును. బంగారుపూత పూయబడిన ఇరువదియొక్క వేల ఆరువందల రాగిరేకులు మానవుడు ప్రతినిత్యము శ్వాసించునట్టి ఇరువదియొక్కవేల ఆరువందల శ్వాసలను సూచించును. డెబ్బదిరెండువేల మేకులు శరీరములోని డెబ్బదిరెండువేల నరములను సూచించును.

కనకసభలోని పదునెనిమిది స్తంభములు పదునెనిమిది పురాణములను సూచించును. కనకసభ మణిపూరక చక్రమును సూచించును. పంచసభలు పంచకోశములను సూచించును.

చిదంబర దేవాలయములోని రహస్యములను సవ్యముగా అర్ధమొనర్చుకొని నట రాజును మిక్కిలి శ్రద్ధ, భక్తి, పవిత్రత, ఏకాగ్ర చిత్తములతో ఎవ్వడు పూజించునో అతడు జ్ఞానమును మఱియు శాశ్వతానందమునుబడయును. అతడు బంధ విముక్తడగును.

తిరువలూర్‌లో జననము ముక్తినొసంగును. కాశీలో మరణ ముక్తినొసంగెను. చిదంబరములోని నటరాజు దర్శనము ముక్తినొసంగును.

కనకసభనానుకొని విష్ణ్వాలయము లేక గోవిందరాజ మందిరమొకటి కలదు. దీనిచే శివకేశవులు తాత్త్వికముగా ఏకమేననియు, వీరశైవ మఱియు వీరవైష్ణవ దురభిమానమును వదలి, విశాల హృదయముతో శివకేశవులను సమానముగా పూజించి, తన ఇష్టదైవమును అన్ని మూర్తులలో గాంచవలయునను పాఠమును మనము నేర్చుకొనవచ్చును.

చిదంబర రహస్యమును గుర్తెఱుంగుటకై నటరాజు మఱియు శివకామి మీయందఱికి విశాల హృదయము నొసంగి ఆశీర్వదింతురు గాక!.

# అహంకార లయమే నివృత్తి ధర్మసారం

**- స్వామి వివేకానంద**

## అహంకార త్యాగమే అన్ని మతముల తత్త్వము

మనలో నుండి వెలువడే ప్రతి కర్మ ప్రతిక్రియగా మనవద్దకే వచ్చేటట్లు, మన పనులు ఇతరుల మీద ప్రభావం చూపవచ్చు. వారివి మనపై ప్రభావం చూపవచ్చు. దుష్కార్యాలు చేసేకొద్ది జనులు మరింత దుర్జనులవడం, సత్కార్యాలు చేసేకొద్దీ వారి బలం మెట్టుమెట్టుగా పెరగటం, సదా మంచి పనులనే చేయడం వారికలవాటుకావడం మీరంతా గుర్తించి వుండ వచ్చును. ఈ కర్మప్రభావాతిశయాన్ని వివరించడానికి ఒకరి మీద ఒకరి ప్రభావ ప్రతిప్రభావాలు చూపుకునే శక్తి మనకున్నదనటంకంటె వేరే ఆధారం లేదు. ప్రకృతి శాస్త్రం నుండి దీనికొక ఉదాహరణ. నేనొక పని చేస్తున్నప్పుడు నా మనస్సు ఫలానా స్పందనస్థితిలో వుంటుందని చెప్పవచ్చును. నా మనఃస్థితి ప్రభావానికి లోనైన ప్రవృత్తి సదృశపరిస్థితులలో నున్న మనస్సు లన్నిటికి వుంటుంది. ఒకే రీతిని శ్రుతిమేళగింపబడిన వివిధ వాద్యాలు ఒకే గదిలో వున్నప్పుడు వాటిలో ఒకదానిని ధ్వనింపచేస్తే తామూ మ్రోగి ఆ స్వరాలనే పలికే ప్రవృత్తి మిగిలిన వాద్యాలకు వున్నదనటం మీరంతా గమనించి వుంటారు. కాబట్టి సమానమైన మేళగింపు వున్న మనస్సులన్నీ ఏదో ఒక్క ఆశయ ప్రభావానికి సమానంగానే లోనవుతాయి. మనస్సుపై ఆశయాల ప్రభావం దూరం మొదలైన కారణాలనుబట్టి భేదిల్లుతుందిగాని ఆశయాల తాకిడికి మనఃకవాటం ఎప్పుడూ తెరవబడే వుంటుంది. నేనొక దుష్కార్యం చేస్తున్నాననుకోండి. అప్పుడు నా మనస్సు ఫలానా స్పందన స్థితిలో వుంటుంది. లోకంలో అలాంటి స్థితిలోనే వున్న ఇతరుల మనస్సు లన్నిటికి నా మనస్స్పందన స్థితి ప్రభావానికి లోనయ్యే అవకాశం వుంటుంది. ఇలాగే నేనొక మంచి పనిని చేస్తున్నప్పుడు నా మనస్సు మరో స్పందనస్థితిలో వుంటుంది. అలాంటి స్థితిలో వున్న ఇతరుల మనస్సులన్నీ నా మనఃప్రభావానికి లోనయ్యే అవకాశం వుంటుంది. మనస్సుల ఒకదానిపై ఒకటికి గల యీ ప్రభావం ఇంచుమించు దానిదాని బిగుతులలోని ఎక్కువ తక్కువలను బట్టి వుంటుంది.

పై దృష్టాంతాన్నే మరికొంత అనుసరిద్దాం – కాంతి తరంగాలు ఏదో ఒక లక్ష్యాన్ని చేరుకోవడానికి ముందుగా కొన్ని లక్షల సంవత్సరాలు పయనించి వుండవచ్చును గదా. అలాగే భావతరంగాలు దేనితో కలిసిపోయి తాము స్పందిస్తాయో ఆ లక్ష్యాన్ని చేరడానికి ముందు వందల సంవత్సరాలు పయనించి వుండవచ్చును. కాబట్టి మన వాతావరణంలో మంచి చెడ్డవైన భావస్పందనాలు నిండివుండే అవకాశం ఎంతైనా వున్నది. ప్రతి మనస్సు





నుండి వెలువడే ప్రతిభావమూ తనను స్వీకరించడానికి అనువైన మనస్సును కలుసుకొనే వరకు స్పందిస్తూ పయనిస్తూనే వుంటుంది. ఇలాంటి భావాలను గైకొనడానికి కవాటాన్ని తెరిచివుంచుకొన్న ఏ మానసమైనా వెంటనే వాటిని స్వీకరిస్తుంది. కాబట్టి ఒక వ్యక్తి దుష్కార్యాలను చేస్తున్నప్పుడు అతడు తన మనస్సును ఒక బిఱ్ఱు స్థాయికి తెచ్చుకొంటాడు. అలాంటి స్థాయికి తగినట్టి వాతావరణంలో ఇదివరకే వున్నవని చెప్పుకొన్న తరంగాలన్నీ అతడి మనసులో ప్రవేశించడానికి తొణికిసలాడతాయి. దుష్కార్యాలను చేసే వ్యక్తి సాధారణంగా చెడుపనులను ఇంకా యింకా ఎక్కువగా చేయడానికి కారణం ఇదే. అతడి దుష్కార్యాలు తీవ్రంగా పెరిగిపోతుంటాయి. సత్కార్యాలు చేసే వ్యక్తి విషయం కూడా ఇలాగే వుంటుంది. వాతావరణంలోని 'మంచి' కెరటాలన్నిటిని అతడు తనలోనికి చొరవనిస్తాడు, అతడి సత్కార్యాలు మరింత పెరిగిపోతాయి. కాబట్టి దుష్కార్యాలు చేసే పక్షంలో రెండు రకాల ఆపదలకు గురవుతున్నాం. మనలను ఆవరించి వున్న దుర్భావాలన్నిటికి మనలోనికి ప్రవేశమిస్తున్నామనడం ఒకటి, కొన్ని వందల సంవత్సరాల తరువాతైనా ఇతరుల మీద ప్రభావం చూపే చెడును సృష్టించటం రెండవది. మన దుష్కార్యాచరణం వల్ల మనకు ఇతరులకూ బాధ కలుగుతుంది. మన సత్కార్యాచరణ వల్ల మనకూ, పరులకూ మంచి కలుగుతుంది. అంతేకాక మానవుడిలోని ఇతర శక్తులన్నిటిలాగా మంచి చెడు అనే యీ శక్తులూ బాహ్యప్రపంచం నుండి తాము బలాన్ని సంపాదించుకొంటున్నాయి.

కర్మయోగానుసారం, మనం చేసే కర్మ ఫలవంతం కానిదే నశించదు. ప్రకృతిలోని ఏ శక్తీ దానిని ఫలింపనివ్వక నిరోధించలేదు. నేనొక దుష్కార్యాన్ని చేస్తే దాని దుష్ఫలాన్ని నేను అనుభవించి తీరాలి. యీ ప్రపంచంలోని ఏ శక్తీ దాన్ని మాన్పలేదు, ఆపలేదు. ఇలాగే నేనొక సత్కార్యాన్ని చేస్తే అది సత్ఫలప్రదం కాకుండా అడ్డుకునే శక్తి యీ ప్రపంచంలో లేదు. కారణముంటే కార్యం వుండి తీరాలి, దాన్ని ఏదీ ఆపలేదు, అడ్డుకోలేదు. ఇక కర్మయోగాన్ని గురించి అతిచక్కని అనుపేక్ష్యమైన విషయం ఒకటి ప్రస్తావింపదగినది:– మన సత్కార్యాలు దుష్కార్యాలు అత్యంతం, అన్యోన్యసంబద్ధాలై వున్నాయి. మంచి చెడుల మధ్య ఒక గీత గీసి, ఇది పూర్తిగా మంచికార్యం, ఇది పూర్తిగా చెడ్డకార్యం అని చెప్పలేం. ఒకే సమయంలో సత్ఫలితాన్ని దుష్ఫలితాన్ని యివ్వలేని కార్యం లేనేలేదు. దీనికి అతి దగ్గరి ఉదాహరణ: నేను మీతో ప్రసంగిస్తున్నాను. మీలో కొంతమంది నేను సత్కార్యాన్ని చేస్తున్నానని భావించవచ్చు. కాని యిదే సమయంలో వాతావరణంలోని కొన్ని వేల క్రిములు నాచే చంపబడుతున్నాయేమో! ఆ విధంగా కొన్ని ప్రాణులకు చెడును చేస్తున్నానేమో, మనం చేసే పని మనకు అత్యంత సన్నిహితమై, మన పరిచయస్తులకు తగులుతూ వారికి మేలు చేస్తుంటే దానిని గొప్ప సత్కార్య మంటున్నాం. ఉదాహరణకు మీరు నా ఉపన్యాస వ్యాపారం చాలా మంచిదని చెప్పవచ్చును. కాని క్రిములలా చెప్పవు కదా. మిమ్మల్ని మీరు చూస్తున్నారు కాని క్రిములు మీకు కనిపించ

లేదు. నేను చేసే ప్రసంగం మీ విషయంలో ఎలాంటి ఫలితాన్ని యిస్తుందో మీకు ఆ రీతిలో కనబడటం లేదు. కాబట్టి మన దుష్కార్యాలను కూడా మనం పరిశీలించి చూస్తే ఎక్కడో వాటివల్ల కొంతమేలు జరగడానికి అవకాశం వుందని మనకు తెలుస్తుంది. సత్కర్మలలో కూడా ఏదో కొంత చెడు వుందని, ఒట్టి దుష్కర్మలలోను ఏదో ఒక మూల కొంత మేలు వున్నదని గుర్తించే వ్యక్తే కర్మ రహస్యాన్ని గ్రహించినవాడు.

కాని దీనివలన తేలేదేమిటి? మనమెంత ప్రయత్నించినా పూర్తిగా పవిత్రమని చెప్ప దగ్గ కర్మగాని, పూర్తిగా అపవిత్రమని చెప్పదగిన కర్మగాని – పవిత్రతాపవిత్రతలను అహింస, హింస అనే అర్ధంలో తీసుకుంటే వుండబోదు. ఇతరులకు హింస కలగకుండా జీవించలేం, శ్వాసించలేం. మనం నోట పెట్టుకొనే ప్రతి అన్నపుముద్ద మరొకడి నోటి నుండి లాగుకొన్నదే. మన జీవితాలే ఇతరుల జీవితాలను నెట్టివేస్తున్నాయి. మానవులనో, జంతువులనో, సూక్ష్మ క్రిములనో – వీటిలో వేటినైనా నెట్టివేయక మనకు తప్పదు. కాబట్టి కర్మచేత పరిపూర్ణత సిద్ధింపదనే పర్యవసానం సహజంగా కలుగుతున్నది. అనంతకాలం మీరు కర్మ చేసినా క్లిష్టమైన యీ కర్మవ్యూహం నుండి బయటపడే మార్గం లేదు. మీరు కర్మలను ఎడతెరిపి లేక చేస్తున్నా కర్మ ఫలితంలోని యీ మేలు కీళ్ల కలయికకు అంతుండదు.

కర్మకు లక్ష్యమేది అనేది మనం విచారించవలసిన రెండవ విషయం. ఈ విశ్వం పరిపూర్ణస్థితికి వచ్చే సమయం – (ప్రపంచంలో వ్యాధిగాని, జరా మరణాలు గాని, దుఃఖ దౌష్ట్యాలుగాని లేని సమయం – వస్తుందని నమ్మే అధిక సంఖ్యాక జనులు ప్రతిదేశంలోను కానవస్తారు. ఇది చాలా మంచి అభిప్రాయమే. అజ్ఞానులకు ఉత్సాహాన్ని, ఉన్నతిని కలుగచేసే మంచి ప్రేరక శక్తే. కాని క్షణం ఆలోచిస్తే ఇది అసంభవమని స్పష్టంగా తెలిసిపోతుంది. మంచిచెడులు ఒకే నాణెపు ఇరువైపులు అనడం స్పష్టమైనప్పుడు అది ఎలా శక్యమౌతుంది? మేలు కలుగుతూ అదే సమయంలో కీడు లేకుండటం ఎలా సాధ్యం! పరిపూర్ణత అంటే ఏమిటి? పరిపూర్ణ జీవితమనటం 'విరోధాలంకారం'. మనకూ బాహ్యప్రపంచంలోని ప్రతి వస్తువుకు నిరంతరం సాగే పోరాటమే కదా మన జీవితం. ప్రతిక్షణం బాహ్యప్రకృతితో మనం నిజంగా పోరాడుతూనే వున్నాం. ఓడిపోతే జీవితం అంతరించవలసిందే. తిండికోసం, గాలి కోసం ఎడతెరపిలేక చేసే పోరాటమే జీవితం. వీనిలో ఏది లేకున్నా మరణిస్తాం. జీవితం నిరాటంక సరళప్రవాహం కాదు. అదొక సమ్మిశ్రఫలితం. లోపలవున్న ఫలానా దానికీ బాహ్య ప్రపంచానికి సంఘటిల్లే అనేక విధాలైన యీ పోరాటాన్నే మనం జీవితమంటున్నాం. కాబట్టి అనేక విధాలైన యీ పోరాటం అంతమైనప్పుడు జీవితమూ అంతమౌతుందనటం సుస్పష్టం.

ఈ పోరాటం అంతమైన స్థితినే అదర్శ సౌఖ్యమంటాము. కాని అప్పుడు జీవితమూ అంతమౌతుంది. ఎందుకంటే జీవితమంతమైనప్పుడే యీ పోరాటమూ అంతమౌతుంది.



లోకానికి తోడ్పడటంలో మనం మనకే తోడ్పడుతున్నామని ఇదివరకే గుర్తించాం. మనలను మనం పునీతులం చేసుకొనటమే పరార్థకర్మకు ముఖ్యప్రయోజనం. ఇతరులకు మేలు చేయాలనే నిరంతరం ప్రయత్నించే మనలను మనం మరచిపోవడానికి ప్రయత్నిస్తున్నాం. ఇలా మనలను మనం మరచిపోవడమే జీవితంలో నేర్చుకోదగిన గొప్ప గుణపాఠం. అవివేకంతో మానవుడు తన్నుతాను సుఖిని చేసుకోగలనని భావిస్తాడు. కాని అనేక సంవత్సరాలు కొట్టుమిట్టాడి చివరకు స్వార్ధపరతను చంపుకోవడమే నిజమైన సౌఖ్యమని, తన సౌఖ్యం తన చేతిలో వున్నదేగాని ఇతరుల చేతుల్లో లేదని గ్రహిస్తాడు. ప్రతి ధార్మిక కృత్యం, ప్రతి ప్రేమభావం, ప్రతి పరహితార్థ కర్మ, ప్రతి సత్కార్యం అల్పమైన మన స్వాతిశయ భావాన్ని తొలగించి మన నీచత్వాన్ని, అల్పత్వాన్ని తలపిస్తుంది కాబట్టి ఇది మంచిదే. జ్ఞాన భక్తి కర్మలు ఇక్కడ ఐక్యమవటం చూస్తున్నాం. మహోన్నత లక్ష్యమేమంటే 'నేను' అనేది పూర్తిగా లేక సర్వం 'నువ్వే' అవటం అఖండము నిత్యము ఐన అహంకార త్యాగం. తెలిసినా తెలుసుకోలేకపోయినా కర్మయోగం మానవుణ్ణి యీ పరమావధిని పొందిస్తుంది. నిర్మగుణ బ్రహ్మమంటే మతధర్మ ప్రబోధకుడు భయపడవచ్చును. తన వ్యక్తిత్వాన్ని, ప్రత్యేకతను నిలుపుకోవాలనే భావంతో 'సగుణ బ్రహ్మ'న్నే అతడు నొక్కి పలుకవచ్చు – వ్యక్తిత్వమంటే, ప్రత్యేకత అంటే అతడి అభిప్రాయమేదైనా కావచ్చును. నీతిని గురించి వారి భావాలు – నిజంగా అవి యోగ్యములై వుంటే – అత్యున్నత స్వాత్మత్యాగంపై ఆధారపడి వుండటం విధాయకం. సమస్త నీతికీ అహంకారత్యాగమే మూలాధారం. మానవుల విషయంలోగాని, జంతువుల విషయంలోగాని, దేవతల విషయంలోగాని, సమస్త నీతివ్యవస్థలకు ఇదే మూలతత్త్వం, ప్రధానాశయం. ***(సశేషం...)***

---

## శాంతి పత్రిక చందాదారులకు విజ్ఞప్తి !

- శాంతి పత్రిక ప్రతినెలా 1,2 & 3 తేదీలలో పోస్టు చేయబడును.
- సం॥ర చందా రూ. 100/-, జీవిత చందా రూ. 1000/- (12 సంవత్సరముల వరకు మాత్రమే). M.O. ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు.
- M.O. ఫారంలో దిగువ For Communication భాగములో మీ పూర్తి చిరునామా వ్రాయాలి. తదుపరి క్రొత్త చందా లేక పాత చందా అనునది క్లుప్తముగా వ్రాయాలి. పాత చందా అయితే చందాదారు సంఖ్య వ్రాయాలి.
- చందా కాలం ముగింపుకు నెలముందే రెన్యువల్ చేసుకొంటే మంచిది.
- అడ్రసు మార్పును ఉత్తరము ద్వారా తెలుపుతూ చందా నెంబరు వ్రాయాలి.
- చందా వివరములు తెలుపని యెడల సొమ్మును విరాళముగా జమ చేయబడును.

**కార్యదర్శి, శాంతి ఆశ్రమం (PO)**
వయా శంఖవరం-533 446, తూ॥గో॥ జిల్లా.

# శ్రీ కృష్ణభక్తి ప్రధానమైన ప్రతము

## ఒక్క పరమాత్మయే ఎల్లరకు రక్ష.

*(సవరణ - గత సంచికకు ముందు...)*

**(శ్రీ బ్రహ్మ వైవర్త మహాపురాణము, తృతీయ ఖండము-ఏకతింశత్తయోధ్యాయః**
**పరశురామ శ్రీకృష్ణ కవచ ప్రదానము)**

పరమ శివుడు పరశురామునకు ఉపదేశించిన మంత్రమునకు ఆరాధ్య దైవము పరిపూర్ణుడు గోపగోపికానాథుడగు శ్రీకృష్ణుడే. శంకరుడుపదేశించిన త్రైలోక్యవిజయమను కవచము చాలా అద్భుతమైనది. అట్లే అతడుపదేశించిన స్తోత్రము వలన గొప్ప సంపద మరియు యోగము కలుగును. అతడుపదేశించిన కల్పతరువను మంత్రము సమస్తమైన కోరికలను తీర్చును. వీటిని పరమశివుడు రత్నపర్వత సమీపమున, స్వయంప్రభానదీ తీరము నున్న పారిజాత వనములోని పరమేశ్వరుడి ఆశ్రమమున మాధవుని యొక్క సమీపమున ఉపదేశించెను.

భృగువంశమున పుట్టిన భార్గవరామా! నిన్ను నా పుత్రుని కంటె మిన్నగా ప్రేమించు చున్నాను. అందువలన త్రైలోక్య విజయమను ఈ కవచమును స్వీకరింపుము. శ్రీకృష్ణునకు చెందిన ఈ త్రైలోక్య విజయమను కవచము అత్యద్భుతమైనది. సమస్త జయములను కలిగించును.

ఈ కవచమును శ్రీకృష్ణుడు గోలోకమున బృందావనములోని రాసమండలమున నున్న రాధికాశ్రమమున నాకు ఉపదేశించెను. ఇది మిక్కిలి రహస్యమైనది. సమస్త మంత్రములకు సారరూపమైనది. మిక్కిలి పుణ్యమైన దీనిని నీపై నున్న ప్రేమతో నీకు ఉపదేశించుచున్నాను.

ఈ కవచమును శరీరమున ధరించి, పఠించి మూల ప్రకృతియగు దుర్గాదేవి శుంభ నిశుంభులను మహిషాసురుని, రక్తబీజుని చంపగలిగినది. అట్లే నేను సర్వతత్వములను తెలిసికొని జగత్సంహార కారకుడనైతిని. అట్లే జయింపరాని త్రిపురములను అవలీలగా జయించితిని. దీనిని ధరించినందువలననే బ్రహ్మదేవుడు సృష్టిని చేయగలిగెను. శేషుడు అనంత విశ్వమును, అశేషుని ఆది కూర్మము అవలీలగా మోయుచున్నారు. ఈ కవచమువలననే వాయుదేవుడు సర్వప్రాణులకు ఊపిరిగానున్నాడు. వరుణుడు సిద్ధినందినాడు. కుబేరుడు ధనాధిపతియైనాడు. ఇంద్రుడు దేవతలకు అధిపతి కాగలిగెను. సూర్యుడు తేజోరాశియైనాడు. చంద్రుడు మహాబలపరాక్రమంతుడయ్యెను. అగస్త్య మహాముని సప్త సాగరములను త్రాగ



గలిగెను. అట్లే వాతాపియను రాక్షసుని జీర్ణము చేసికోగలిగెను. ఈ కవచమును ధరించి పఠించినందువలననే భూమి అన్నిటికి ఆధారము కాగలిగినది. గంగ జగములనన్నిటిని పవిత్రము చేయగలిగినది. ధర్మదేవత ధర్మవిధులలో శ్రేష్ఠుడు కాగలిగెను. సరస్వతీదేవి సమస్త విద్యలకు అధిదేవియైనది. జగన్మాతయగు అన్నపూర్ణాదేవి పరాత్పర కాగలిగినది. అగ్ని దేవుడు పరమశుద్ధుడు, తేజోవంతుడు కాగలిగెను. సనత్కుమారుడు జ్ఞానవంతులలో శ్రేష్ఠుడు కాగలిగెను.

**త్రైలోక్య విజయస్యాస్య కవచస్య ప్రజాపతిః ।**
**ఋషిశ్ఛందశ్చ గాయత్రీ దేవో రాసేశ్వరః స్వయం ॥**

**త్రైలోక్య విజయప్రాప్తౌ వినియోగః ప్రకీర్తితః ।**
**పరాత్పరం చ కవచం త్రిషు లోకేషు దుర్లభం ॥**

**ప్రణవో మే శిరః పాతు శ్రీకృష్ణాయనమః సదా ।**
**పాయాత్కపాలం కృష్ణాయ స్వాహా పంచాక్షరః స్మృతః ॥**

**కృష్ణేతి పాతు నేత్రే చ కృష్ణ స్వాహేతి తారకం ।**
**హరయే నమ ఇత్యేవం భ్రూలతాం పాతు మే సదా ॥**

**ఓం గోవిందాయ స్వాహేతి నాసికాం పాతు సంతతం ।**
**గోపాలాయనమో గండౌ పాతు మే సర్వతః సదా ॥**

**ఓం నమో గోపాంగనేశాయ కర్ణౌ పాతు సదామమ ।**
**ఓం కృష్ణాయ నమః శశ్వత్పాతు మేఽధర యుగ్మకం ॥**

**ఓం గోవిందాయ స్వాహేతి దంతౌఘం మే సదాఽవతు ।**
**పాతు కృష్ణాయ దంతాధో దంతోర్ధ్వం క్లీం సదాఽవతు ॥**

**ఓం శ్రీకృష్ణాయ స్వాహేతి జిహ్వికాం పాతుమే సదా ।**
**రాసేశ్వరాయ స్వాహేతి తాలుకం పాతుమే సదా ॥**

**రాధికేశాయ స్వాహేతి కంఠం పాతు సదా మమ ।**
**నమో గోపాంగనేశాయ వక్షః పాతు సదామమ ॥**

**ఓం గోపేశాయస్వాహేతి స్కంధం పాతు సదా మమ ।**
**నమః కిశోరవేషాయ స్వాహా పృష్ఠం సదాఽవతు ॥**

**ఉదరం పాతు మే నిత్యం ముకుందాయ నమః సదా ।**
**ఓం హ్రీం క్లీం కృష్ణాయ స్వాహేతి కరౌపాతు సదామమ ॥**

**ఓం విష్ణవే నమో, బాహుయుగ్మం పాతు సదా మమ ।**
**ఓం హ్రీం భగవతే స్వాహా నఖరం పాతు మే సదా ॥**

**ఓం నమో నారాయణాయేతి నఖరంధ్రం సదాऽవతు ।**
**ఓం హ్రీం హ్రీం పద్మనాభాయ నాభిం పాతు సదామమ ॥**

**ఓం సర్వేశాయ స్వాహేతి కంకాళం పాతుమే సదా ।**
**ఓం గోపీరమణాయ స్వాహా నితంబం పాతుమే సదా ॥**

**ఓం గోపీరమణనాథాయ పాదౌపాతు సదామమ ।**
**ఓం హ్రీం క్లీం రసికేశాయ స్వాహా సర్వం సదాऽవతు ॥**

**ఓం కేశవాయస్వాహేతి మమ కేశాన్ సదాऽవతు ।**
**నమః కృష్ణాయ స్వాహేతి బ్రహ్మరంధ్రం సదాऽవతు ॥**

**ఓం మాధవాయస్వాహేతి మే లోమాని సదాऽవతు ।**
**ఓం హ్రీం శ్రీం రాసికేశాయ స్వాహా సర్వం సదాऽవతు ॥**

**పరిపూర్ణతమః కృష్ణః ప్రాచ్యాం మాం సర్వదాऽవతు ।**
**స్వయం గోలోకనాథో మామాగ్నేయ్యాం దిశి రక్షతు ॥**

**పూర్ణబ్రహ్మస్వరూపశ్చ దక్షిణే మాం సదాऽవతు ।**
**నైఋత్యాం పాతుమే కృష్ణః పశ్చిమే పాతు మాం హరిః ॥**

**గోవిందః పాతుమాం శశ్వద్వాయవ్యాం దిశి నిత్యశః ।**
**ఉత్తరే మాం సదా పాతు రసికానాం శిరోమణిః ॥**

**ఐశాన్యాం మాం సదాపాతు బృందావన విహార కృత్ ।**
**బృందావనీ ప్రాణనాథః పాతు మామూర్ధ్వదేశతః ॥**

**సదైవ మాధవః పాతు బలిహారీ మహాబలః ।**
**జలేస్థలే చాంతరిక్షే నృసింహః పాతు మాం సదా ॥**

**స్వప్నే జాగరణే శశ్వత్పాతు మాం మాధవః సదా ।**
**సర్వాంతరాత్మా నిర్లప్తః పాతు మాం సర్వతో విభుః ॥**

త్రైలోక్య విజయమను నీ కవచమునకు ఋషి బ్రహ్మదేవుడు. ఛందస్సు గాయత్రీ ఛందస్సు. దేవత రాసేశ్వరుడగు శ్రీకృష్ణపరమాత్మయే. మూడు లోకములందు జయము లభించుటకై దీనిని వినియోగింపవలెను. పరాత్పరమగు ఈ కవచము మూడు లోకములందును లభింపదు.



ఓం శ్రీకృష్ణాయ నమః అను మంత్రము నా శిరస్సును రక్షించుగాక. కృష్ణాయస్వాహా అను పంచాక్షర మంత్రము నా కపాలమును రక్షించుగాక. కృష్ణా అనునది నాకండ్లను, కృష్ణ స్వాహా అనునది నా తారకలను రక్షించుగాక. హరయే నమః అను మంత్రము నాకనుబొమలను రక్షించుగాక. ఓం గోవిందాయ స్వాహా అనునది నానాసికను రక్షించుగాక. గోపాలయ నమః అను మంత్రము నా చెక్కిళ్లను రక్షించుగాక. ఓం నమో గోపాంగనేశాయ అనునది నా చెవులను రక్షించుగాక. ఓం కృష్ణాయ నమః అను మంత్రము నా పెదవులను రక్షించుగాక. ఓం గోవిందాయస్వాహా అనునది నా దంతములను రక్షించుగాక. కృష్ణాయ అనునది క్రింది చిగుళ్ళను, క్లీం అనునది పై చిగళ్ళను, ఓం శ్రీకృష్ణాయ స్వాహా అను మంత్రము నా నాలుకను, రాసేవ్వరాయ స్వాహా అనునది నా తాలువులను, రాధికేశాయ స్వాహా అను మంత్రము నా కంఠమును, నమో గోపాంగనేశాయ అనునది నా వక్షస్థలమును, ఓం గోపేశాయస్వాహా అనునది నా భుజములను, నమః కిశోర వేషాయ స్వాహా అనునది నా పృష్ఠ భాగమును, ముకుందాయనమః అనునది నా ఉదరమును, ఓం హ్రీం క్లీం కృష్ణాయ స్వాహా అనునది నా కరములను, ఓం విష్ణవే నమః అనునది నా బాహువులను, ఓం హ్రీం భగవతే స్వాహా అను మంత్రము నా నఖములను, ఓం నమో నారాయణాయ అనునది గోళ్ల వెనక భాగమును, ఓం హ్రీం హ్రీం పద్మనాభాయ అనునది నాభిని, ఓం సర్వేశాయ స్వాహా అనునది నా ఎముకల గూడును, ఓం గోపీరమణాయ స్వాహా అనునది నానితంబములను, ఓం హ్రీం క్లీం రసికేశాయ స్వాహా అనునది నా సర్వాంగములను రక్షించుగాక! అట్లే ఓం కేశవాయస్వాహా అనునది నా యొక్క వెంట్రుకలను, ఓం మాధవాయస్వాహా అను మంత్రము రోమములను, ఓం హ్రీం శ్రీం రాసికేశాయస్వాహా అనునది నా సమస్తావయవములను రక్షించుగాక !

పరిపూర్ణతముడగు కృష్ణుడు నా తూర్పుదిశను, గోలోకనాథుడు నా ఆగ్నేయ భాగమును, పూర్ణబ్రహ్మస్వరూపుడు నా దక్షిణ భాగమును, కృష్ణుడు నా నైఋతి భాగమును, శ్రీహరి నా పశ్చిమ భాగమును, గోవిందుడు నా వాయవ్య భాగమును, రసిక శిరోమణి నా ఉత్తర భాగమును, బృందావన విహారి నా ఈశాన్య భాగమును, బృందావనీ ప్రాణనాథుడు నా ఊర్ధ్వభాగమును, మహాబలుడగు బలిహారి, మాధవుడు, నృసింహుడు భూభాగమున, జలభాగమున, ఆకాశ భాగమున నన్నెల్లప్పుడు రక్షింతురు గాక. మాధవుడు స్వప్నావస్థయందును, జాగ్రదవస్థ యందును నన్నెల్లప్పుడు రక్షించు గాక. సర్వాంతరాత్మ స్వరూపి, నిర్లిప్తుడగు శ్రీకృష్ణుడు నన్నెల్లప్పుడు అన్ని దిక్కుల నుండి రక్షించు గాక.

# శ్రీరామ గీత

- వినతి

## గురువునాశ్రయించిన ముక్తి కలుగును.

గురు పాదుకలు సేవించడం వలన కామక్రోదాది అరిషడ్వర్గములు అనే సర్పాలు నిరోధింపబడతాయి. గరుత్మంతుడు సర్పాలను ఎత్తుకెళ్ళిపోయినట్లు, గురువు కామక్రోధాలను తొలగించివేస్తాడు. అప్పుడు వివేక వైరాగ్యాలు కలుగుతాయి. గురుపాదుకలను సేవించడం అంటే, ముందు గురువుగారు నివసించే ప్రదేశము శుభ్రంగా వుంచడం, తర్వాత ఆయన దేహానికి ఏవైనా సేవలు కావాల్సి వుంటే అందించడం. ఆ తర్వాత ముఖ్యంగా గురువు గారు ఏ తత్వాన్నైతే అందించారో దాన్ని నిరంతరం మననం చేయడం అనేది గురుపాదుకుల సేవ అవుతుంది. ఈ సేవ వలన మనస్సు శుద్ధమైన లక్ష్మణుడు శ్రీరామచంద్రుల వారిని, నేను ఏ విధంగా ఈ కర్మల నుండి తరింపబడి సంసార సముద్రాన్ని దాటాలి అని ప్రశ్నించినప్పుడు శ్రీరాముడు ఈ విధంగా సమాధానం చెబుతారు.

గుణాలను బట్టి వర్ణాశ్రమ ధర్మాలు ఏర్పడ్డాయి. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, ఆయా వర్ణ ధర్మాన్ని మరియు వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించే వారికి మనస్సు శుద్ధం అవుతుంది. అలా శుద్ధ మనస్సుతో గురువుగారిని శరణాగత భావంతో ఆశ్రయిస్తే ఆత్మజ్ఞానము లభిస్తుంది. శరణాగతి లేదా శ్రద్ధకు ఉదా॥. పార్వతి దేవి ఒకసారి పరమేశ్వరుడిని అడిగినదట. శ్రీశైల శిఖర దర్శనం సర్వపాపాలు తొలగించి, పునర్జన్మ లేకుండా చేస్తుందని ప్రజలు అనుకుంటున్నారు ఇది నిజమేనా? శివుడు, రేపు చూద్దువుగాని నేను ఎలా చెబితే అలా నటించు అని అన్నాడట. తరువాతరోజున శివపార్వతులు వృద్ధులుగా మారి, ముసలి ఆయన కోనేటిలో పడిపోయాడు. ఆయన భార్య విలపిస్తూ నా భర్తను కాపాడండి, ఆయన వేద వేదాంగాలు చదవిన మహానిష్ఠాతుడు, కాని పాపాత్ములు ఎవ్వరూ ఆయనను ముట్టుకోవద్దు చనిపోతాడు అని. అందరూ చూచి, ఆమె మాటలు విని తమ దారిలో తాము వెళ్ళిపోతున్నారు. ఒక్క మధ్య వయస్సు స్త్రీ మాత్రం వెళ్ళి ఆ వృద్ధున్ని తీసుకొని వస్తుంది. ఆమె ఆ వృద్ధురాలితో అంటుంది. “నేను నిన్ననే ఉపవాసం వుండి, శ్రీశైల శిఖర దర్శనం చేసుకున్నాను. నా పాపాలు అన్నీ తొలగిపోయాయి”. వెంటనే శివపార్వతులు ఆమెను తమతోపాటు కైలాసానికి తీసుకొని వెళ్ళిపోతారు. అలాంటి శ్రద్ధ, నమ్మకం వుండాలి భక్తుడికి. అలాగే గురువాక్యముల పట్ల శ్రద్ధ, విశ్వాసం వుంటే గురువు చూపించే ఆ శిఖరాన్ని అందుకోగలరు అన్నదానికి ఉపమన్యుడి కథ ఒక చక్కటి ఉదా॥. ఉపమన్యుడికి గురువుగారు చెబుతారు నేను చెప్పే వరకు నీవు ఏ ఆహారం తీసుకోకుండా ఈ గోవులను మేసుకొనిరా! అని. పాపం ఉపమన్యుడికి చాలా ఆకలి వేసింది. పాలు పితుకుతుంటే ఆ నురుగు నోట్లో పడినదని తెలిసిన గురువుగారు



కోప్పడ్డారు. చివరికి జిల్లేడు పాలు త్రాగి అడవిలో కండ్లు పోగొట్టుకొని నూతిలో పడ్డాడట! అప్పుడు అశ్వినీ దేవతలను ప్రార్ధిస్తే కండ్లు వచ్చాయట. అప్పుడు గురువుగారు ఉపమన్యుడ్ని వెతుక్కుంటూ వచ్చి, అతని శ్రద్ధకు మెచ్చుకొని జ్ఞానాన్ని ఉపదేశిస్తాడు. కర్తవ్య కర్మలను పూర్తి చేసుకొని వస్తేనే జ్ఞానం లభ్యం అవుతుంది. గురువులు అప్పుడే శిష్యులను స్వీకరిస్తారు.

ఈ శరీరముతో కర్మలు చేస్తున్నప్పుడు కొన్ని ధర్మమైనవి, మరికొన్ని అధర్మమైనవి లేదా రాగద్వేషాలతో కూడుకున్నవి అవుతాయి. అందుకే మరలా మరలా ఈ ఉపాధులు వస్తూ వుంటాయి. మనం చేసిన కర్మలు వాసనా రూపంలో సూక్ష్మంగా వుంటాయి. అవే మరలా జన్మ రావడానికి తోడ్పడతాయి. కర్మలు సంచిత, ప్రారబ్ధ, ఆగామి అని 3 రకాలుగా వుంటాయి. సంచిత కర్మలు తత్వజ్ఞానం వలన నశింపబడతాయి. ప్రారబ్ధ కర్మలు అనుభవిస్తే నశింపబడతాయి అంటే సంధించిన బాణం. ఆగామి కర్మలు సంధించవలసిన బాణం. అంటే ప్రారబ్ధ కర్మలు అనుభవిస్తున్నప్పుడు మనకు కలిగే జ్ఞానం వలన ఏ కర్మల ద్వారా మనకు శాంతి లభిస్తుందో, ఏ కర్మల ద్వారా మానవ జన్మ యొక్క గమ్యాన్ని చేరగలమో ఆ కర్మలను మాత్రమే చేయుట. అంటే రాగద్వేషాలు లేని ధర్మబద్ధమైన కర్మలు చేయుటకు మనకు అవకాశం వున్నదన్నమాట! ఇక్కడ కామ్య కర్మలు చేస్తే మళ్ళీ అవి బంధానికి దారి తీస్తాయి. అందుకే కామ్య కర్మలు చేయరాదు.

సంసారానికి మూలకారణం అజ్ఞానం. అజ్ఞానం అంటే ఈ శరీర మనోబుద్ధులు నావి అని అనుకోవడము. వీటి నాశనం జ్ఞానం వలన మాత్రమే జరుగుతుంది. కర్మలు అజ్ఞాన జీవితములు. జ్ఞానం వలన మాత్రమే అజ్ఞానం తొలగుతుంది. అలాగని కర్మలను మానెయ్యమని చెప్పలేదు. ఉద్ధవుడు శ్రీకృష్ణుని మిత్రుడు. అతనికి తాను చాలా జ్ఞానిని అని కాస్త అహంకారం వుండేది. గోపికలకు జ్ఞానం బోధిస్తాను అని ఒకసారి అంటే, మాకెందుకు జ్ఞానం మా మనస్సు ఎప్పుడూ శ్రీకృష్ణుని యందు లయం అయివున్నది అని సమాధానము ఇచ్చారట. అప్పుడు ఉద్ధవుడి అహంకారం తొలగినదట. జ్ఞానం భక్తి ఉంటేనే శోభిస్తుంది. మలయాళస్వామి అంటారు ముక్తి అనే సోపానాన్ని అధిరోహించాలంటే కర్మ, యోగం, భక్తి, జ్ఞానం అనేవి ఉండాలి. కర్మలు నిష్కామ బుద్ధితో చేయాలి. భగవత్ అర్పిత కర్మలు చేయాలి.

యోగం ఎందుకు చేయాలి అంటే దేహదారుఢ్యం కోసం. సాధన కోసం దేహాన్ని దృఢంగా చేయాలి. అంతేగాని భోగాలను అనుభవించడం కోసం కాదు. భక్తితోనే జ్ఞానం రాణిస్తుంది. ఒకసారి ఒక రామభక్తుడికి రాత్రంతా దోమలు కుడుతున్నాయి. రాత్రి నిద్ర పట్టట్లేదు. అందువలన ప్రొద్దున్నే లేచి, పూజ చేయలేకున్నాడు. ఈ విషయాన్ని రాముడి దగ్గర మొర పెట్టుకున్నాడు, నేను ఎలా నీకు పూజ చేయగలను అని. అంటే తర్వాత రోజు దోమలన్నీ వెళ్ళిపోయాయి. కర్మలను త్యజించకూడదు. భగవంతుడికి అర్పించి చెయ్యాలి. చివరికి వివేకంతో శరీరము, మనస్సు, బుద్ధిని ఆత్మ నుండి వేరుచేయాలి. తర్వాత జ్ఞానాగ్ని ద్వారా మనస్సులోని మలినాలను తొలగించాలి. అటువంటి హృదయం ద్వారా మాత్రమే జ్ఞానాన్ని పొందవచ్చు.

# సంస్కృత దినోత్సవం

**- సిలువేరు సుదర్శన్**

## సంస్కృతమే జ్ఞాన భాండాగారము.

సంపూర్ణ సృష్టి యొక్క నిగూఢమైన రహస్యాలు మరియు మానవ జీవితం యొక్క పరమ సత్యపు గాంభీర్యం అయినప్పటికి రసమయ చింతన యొక్క విశాలమగు భాండాగారం ఒకవేళ ఏ భాషలోనైనా లభించిందంటే అది – భారత్‌కు చెందిన గౌరవశాలియగు సంస్కృత భాష, వేదాలు, ఉపనిషత్తులు, స్మృతులు, పురాణాలు, రామాయణం, మహాభారతం, గీత, భాగవతం వంటి అనేక సంస్కృత గ్రంథాలు ఉన్నాయి. వీటిలో అందరికి హితకరమగు జ్ఞానానికి చెందిన సూత్రాల, సిద్ధాంతాల ప్రసంగాల ఖజాన ఉంది. అలాగే వాటి యొక్క భాష్యం కూడా ఉంది. వాటిద్వారా మనం కేవలం మానవ జీవితం యొక్క పరమ ఉన్నత దశను పొందడమే కాకుండా వర్తమానపు, సామాజిక సమస్యల యొక్క మూలాన్ని అర్థం చేసుకొని వాటి నివారణకై మార్గదర్శనాన్ని పొంది సుఖమైన, సమృద్ధవంతమైన, నిశ్చింత సమాజము యొక్క రచనను చేయగల్గుతాం.

సంస్కృత భాష యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ భారతదేశపు ప్రధమ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఇలా అంటారు. మానవ సమాజం యొక్క నేటి విక్షిప్తపు దశలో ఇది శాంతిప్రద ఔషధం. వాస్తవానికి నేను పండితుడను కాను, అయితే సంస్కృత విద్య పట్ల నాకు అంతులేని శ్రద్ధ ఉంది. ఎందుకంటే దీనిలో జ్ఞానానికి చెందిన భాండాగారం ఉంది. సంస్కృత విద్య యొక్క అమర రత్నాలు కేవలం చూపించుకోవడానికే పనికి వచ్చే ఆభరణాల వంటివి కావు. ఆ ఆభరణాలతో శోభ అనేది కొంతవరకు పెరగవచ్చు కానీ మానవుని అవసరాల పూర్తి జరుగదు.

అమర రత్నాలలో మృతప్రాయమైన శరీరంలో ప్రాణాన్ని నింపే సంజీవని శక్తి కూడా ఉంది. అయితే ఆ శక్తిని ఎలాగైతే ముత్యం, పగడం, రత్నం మొదలగువాటిని శుద్ధి సంస్కారాలు చేసి తెలివైన వైద్యుడు ఔషధంగా ఉపయోగిస్తాడో అలాగే ఊహించని ఫలితాన్ని చూపిస్తాడో సరిగ్గా అలాగే వీటిని కూడా శుద్ధి సంస్కారాల ద్వారా ఉపయోగంలోకి తీసుకు రాగలగాలి. శాస్త్రాలకు చెందిన రత్నాలు శుద్ధి సంస్కారాలు గావించబడి సద్గురువుల ద్వారా బ్రహ్మవేత్తలు ద్వారా సులభంగా, సుజ్ఞానంగా మరియు లోకోపయోగకరంగా తయారు చేయబడ్డాయి.

మన పూర్వీకులైన ఋషుల యొక్క తాపసుల యొక్క అంతులేని, నిరంతర శ్రమ మరియు అన్వేషణ ఫలమే సంస్కృత సాహిత్య భాండాగారంలో ఉంది. ఒకవేళ మనం దాని యొక్క మహత్తును అర్థం చేసుకొని దానిలో నిమగ్నమై ఉండి ఉంటే, నేడు మనకు ఇంగ్లీషు,



జర్మనీ, ఫ్రెంచ్‌లలో వ్రాయబడిన గ్రంథాలపైన ఆధారపడవలసిన అవసరం ఉండేది కాదు.

ఇంగ్లీషు పండితులు మన గ్రంథాలను చదవడం, చదివించడం ఆరంభించారు. యూరప్‌కు చెందిన దేశాలలో కూడా ప్రత్యేకించి జర్మనీ, ఫ్రాన్స్ మరియు రష్యాలలో అక్కడి పండితులు సంస్కృతాన్ని అభ్యసించడం మొదలుపెట్టారు. అలాగే వారు తమ తమ భాషలలో లెక్కలేనన్ని గ్రంథాలను వ్రాసేశారు. సంస్కృత భాషలో ఎటువంటి శక్తి ఉందంటే, నేటి క్రొత్త క్రొత్త ఆలోచనలను మరియు భావాలను అతి సులభంగా వ్యక్తపరచగలదు. శబ్దాల ఉచ్ఛారణ యొక్క విజ్ఞానానికి సంబంధించి మనవద్ద ఎంతో ఉన్నతి జరిగింది. అలా, దాని ఆధారంగా వ్యాకరణ సృష్టి జరిగింది. మన వర్ణమాల అద్భుతమైనది. ఎంతటి సూక్ష్మతతో స్వరాల (వర్ణాత్మక ధ్వని) యొక్క అభ్యాసాన్ని మన వర్ణమాల తయారీలో చెయ్యటం జరిగిందో అంతటి సూక్ష్మత మరియు శాస్త్రీయత అనేవి మరే ఇతర వర్ణమాలలో లేవు.

సంస్కృతం యొక్క అభ్యాసాన్ని మరియు చదవడాన్ని, చదివించడాన్ని ఎందుకు ప్రోత్సహించాలి? అనే ప్రశ్నకు జవాబుగా రెండు ముక్కలలో చెప్పాలంటే దానియొక్క బాంఢాగారంలో అమూల్యమైన రత్నాలు పడివున్నాయి. మన యొక్క సంస్కృతి మరియు సభ్యత యొక్క జలధార దీని నుండే వెలువడింది. అలాగే నేటిదాకా కొనసాగుతూనే ఉంది. నేను విశ్వసించేదేమిటంటే మానవ సమాజం యొక్క నేటి ఈ విక్షిప్త దశలో దీని నుండి లభించేవి శాంతి ప్రధమగు ఔషధంగా పని చేస్తాయని నేటికి మనం లోకంలో దీని కారణంగానే జీవించి ఉన్నాము. అలాగే భవిష్యత్తులో కూడా జీవించి ఉండగలము అని నేను విశ్వసిస్తూ ఉన్నాను. ***(ఆగష్టు 7వ తేదీ సంస్కృత భాషా దినోత్సవం' అయిన సందర్భంగా)...***


**1. మాతృ ఆశ్రమం**
శాంతి ఆశ్రమము
తోటపల్లి కొండలు, పిన్ : 533446
వయా శంఖవరం, తూ॥గో॥ జిల్లా
ఫోన్ : 7382009962
e-mail : srisanthiashram@gmail.com

**2. విశాఖ శాఖ : శాంతి ఆశ్రమము**
లాసన్స్‌బే, పెదవాల్తేరు – 530 017
విశాఖపట్నం, ఫోన్ : 0891-2538689
e-mail : srisanthiashramvsp @gmail.com

**3. విశ్వశాంతి క్షేత్రం**
కైలాసగిరి,
విశాఖపట్నం

**4. కోటగిరి శాఖ**
పీస్ సెంటర్,
డార్‌మోనా రోడ్, కోటగిరి-643217
నీలగిరి జిల్లా, తమిళనాడు
ఫోన్ : 04266-271945
e-mail : vsvmsktg@yahoo.in
vsvmsktg@gmail.com

**5. కాకినాడ శాఖ**
శాంతి ఆశ్రమము, అశోక్ నగర్,
కాకినాడ-533 004,
తూ॥గో॥ జిల్లా.

**6. పిఠాపురం శాఖ**
స్టువర్టుపేట,
పిఠాపురం – 533 450.

website : www.srisantiashram.org.in

విజ్ఞప్తి !

# గోశాల పునర్నిర్మాణము

దివ్యాత్మ స్వరూపులకు ప్రణామములు...

పూజ్యశ్రీ ఓంకారస్వామి స్థాపించిన గోశాలలో రమారమి, 60 గోవులు, 15 దూడలు, 7 గిత్తలు సంరక్షింపబడుచున్నవి. గోఘృతంతో నిత్య ప్రణవ హోమం నిర్వహించబడుచున్నది. గురుకుల బాలబాలికలకు, ఆశ్రమవాసులకు గో క్షీరము వినియోగించబడుచున్నది.

ప్రస్తుతం ఉన్న గోశాలలు శిధిలావస్థకు రావడమే కాకుండా, గోవుల సంఖ్య పెరుగుట వలన వాటికి సరైన సౌకర్యముతో కూడిన ఆవాసము కల్పించలేకపోతున్నాము. ఈ పరిస్థితి వాటి అనారోగ్యమునకు కూడా హేతువు అగుచున్నది.

అందువలన, వాటికి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన మరియు ఆరోగ్యకరమైన పరిసరాలు, వాతావరణము ఏర్పాటు చేయుట ఎంతైనా ఆవశ్యకమని భావించి, పూజ్యశ్రీ మాతాజీ అన్ని వసతులతో కూడిన "గో సంరక్షణ ప్రాంగణ అభివృద్ధి మరియు గోశాల పునర్నిర్మాణము" చేపట్టవలెనని సంకల్పించినారు.

దీని నిమిత్తం ప్రస్తుతం వున్న పురాతన గోశాలలను తొలగించి, రమారమి ఒక అర ఎకరము స్థలములో సువిశాల గో సంరక్షణ ప్రాంగణము అభివృద్ధి చేయుటకు మొదటి దశగా నిర్మాణ కట్టడాల యొక్క ఆకృతులను ప్రాథమిక అంచనాలను (Designs & Estimations) తయారు చేయించుట జరిగింది. వాటి వివరములు ఆశ్రమ శ్రేయోభిలాషులు మరియు దాతల అవగాహన మరియు సమాచారము కొరకు ఇచ్చట ప్రచురించడమైనది.


ఈ బృహత్కర నిర్మాణంలో భాగస్వాములు కాదలచిన ఆశ్రమ భక్తులు, ఔత్సాహిక దాతలు వారి విరాళములు ధనరూపంలో లేదా డి.డి./చెక్కు ద్వారా శ్రీ శాంతి ఆశ్రమం పేరున పంపగలరని విజ్ఞప్తి. మీ విరాళములకు సెక్షన్ 80జి ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు కలదు.

**ఓం తత్సత్**


గురుసేవలో

– *వినమ్రానంద సరస్వతి*





GENERAL LAYOUT PLAN OF PROPOSED GOSAMRAKSHANA PROJECT
SANTHI ASHRAMAM THOTAPALLI HILLS
SHANKAVARAM E.G.DIST



# గో సంరక్షణ పథకం - ప్రాథమిక అంచనా వివరములు

| | | |
|---|---|---|
| 1. | పురాతన గోశాలలను నిర్మూలించి స్థలము చదును చేయుట మొదలగు పనులు | రూ. 50,000/- |
| 2. | గోవులకు షెడ్డుల నిర్మాణం (4 నెం॥) ఒక్కొక్కటి రూ. 5.00 లక్షల చొప్పున | రూ. 20,00,000/- |
| 3. | దూడలకు షెడ్డు నిర్మాణం (1 నెం॥) | రూ. 1,00,000/- |
| 4. | గోమాతలకు నిత్యపూజలు, ప్రదక్షిణ చేయుటకు నిర్మించదలచిన అందమైన వృత్తాకార గో ప్రదక్షిణ శాల (RCC కట్టడం) | రూ. 6,50,000/- |
| 5. | పశుగ్రాసం మరియు సంబంధిత వస్తువులను పొందుపరచుటకు స్టోర్ రూమ్ | రూ. 1,50,000/- |
| 6. | పరిశుభ్రమైన వసతులతో కూడిన గోవుల ప్రసూతి గది | రూ. 1,50,000/- |
| 7. | గోవులు సేద తీరు ప్రాంగణ అభివృద్ధి మరియు గోవులకు మంచినీటి తొట్టె నిర్మాణం | రూ. 50,000/- |
| 8. | ప్రాంగణ వెలుపలి రహదారుల నిర్మాణం | రూ. 1,00,000/- |
| 9. | ప్రాంగణ లోపలి రహదారుల నిర్మాణం | రూ. 50,000/- |
| 10. | నీటి సరఫరా మరియు మురికి నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు కొరకు | రూ. 2,50,000/- |
| 11. | విద్యుద్దీకరణ ఏర్పాటు కొరకు | రూ. 1,00,000/- |
| 12. | ప్రాంగణ ప్రహరీ గోడ నిర్మాణం, ఫెన్సింగ్ మరియు గేట్స్ నిమిత్తం | రూ. 2,50,000/- |
| 13. | ఇతర సంబంధిత చిన్న చిన్న పనుల కొరకు | రూ. 1,00,000/- |
| | **మొత్తం అంచాన విలువ** | **రూ. 40,00,000/-** |



# వార్తలు - మాతృ ఆశ్రమం

**తేది. 2-10-2017 :** గాంధీజయంతి సందర్భంగా మాతృఆశ్రమ ప్రాథమిక పాఠశాలలో శ్రీ భగవాన్ మాష్టారు గారిచే సభ నిర్వహించబడినది. సభలో స్వామిని వినమ్రానంద వారు, డి.వి.ఆర్.ఆంజనేయులు గారు, గంగరాజు మాష్టారు గాంధీజీ జీవితంలోని పలు ఘట్టాలను వివరించిరి. పిల్లలతోపాటు ఆశ్రమవాసులందరూ ఈ సభలో పాల్గొనిరి.

బ్రహ్మలీన పూజ్యశ్రీ స్వామి చిదానంద వారి జన్మతేది 24న ప్రతినెలవలె ఈ నెల కూడ మాతృ ఆశ్రమం, పిఠాపురం, కాకినాడ, విశాఖపట్నం, కోటగిరి శాఖలలో వృద్ధులకు బియ్యం, పప్పు వితరణ కావించబడినది.

**తేది. 26-10-2017 నుండి ది. 1-11-2018 :** మాతృ ఆశ్రమంలో తేది. 26-10-2017న పూజ్య జ్ఞానేశ్వరి మాతాజీ వారి దీప ప్రజ్వలనతో శాంతి ప్రార్థనతో సాధన సప్తాహం ప్రారంభం అయినది. ఈ సప్తాహంలో 'దక్షిణామూర్తి స్తోత్రం'పై స్వామిని వినమ్రానంద వారి వ్యాఖ్య బ్రహ్మచారి హరిహర సుబ్రహ్మణ్యం వారిచే 'ప్రణవం'పై ప్రవచనం, బ్రహ్మచారిణి సుహిత చైతన్య గారిచే 'హనుమాన్ చాలీసా' అర్థ వివరణ చెప్పబడినది. తేది. 31-10-2017న సామూహికంగా సత్యనారాయణ వ్రతం, ది. 1-10-2017న దామోదర అర్చన సామూహికంగా నిర్వహించబడినది.

**తేది. 3-11-2017 :** కార్తీక పౌర్ణమి సందర్భంగా సా॥ 6 గం॥లకు దీప పూజ, తులసి అష్టోత్తర శతనామార్చన బ్రహ్మచారిణి సుహిత చైతన్య గారిచే నిర్వహించబడినది.

# దైవసాయుజ్యము

**తేది. 31-10-2017 :** శ్రీ సి.యస్.రాజు గారు ఆశ్రమ భక్తులు, శ్రేయోభిలాషులు, దాత. వీరు రాజమండ్రి తమ స్వగృహంలో దైవసాయుజ్యం పొందిరి. వీరు భౌతికంగా లేకపోవడము ఆశ్రమానికి తీరనిలోటు. వీరి ఆత్మశాంతి కోరుతూ మృత్యుంజయ మహా మంత్రము, శాంతి ప్రార్థన ఆశ్రమవాసులచే చేయబడినది.

**తేది. 24-10-2017 :** సౌత్ ఆఫ్రికా శివానంద ఆశ్రమ భక్తులు శ్రీ వివేకానంద రామన్ గారి ధర్మపత్ని శ్రీమతి ధనలక్ష్మి తమ స్వగృహంలో దైవసాయుజ్యం పొందిరి. వీరు ప్రతి సం॥ శ్రీ శాంతి ఆశ్రమమునకు వచ్చి ఎంతో భక్తిశ్రద్ధలతో సాధన చేసుకొని, నామ సంకీర్తన కావించి వెళ్ళుచుందురు. వీరి ఆత్మశాంతి కోరుతూ మృత్యుంజయ మహా మంత్రము, శాంతి ప్రార్థన ఆశ్రమవాసులచే చేయబడినది.

## శాశ్వత అన్నదాన పథకము

| | | |
|---|---|---|
| 1. | రూ. 10,000-00 | శ్రీ ఇర్రంకి వేంకటేశ్వరస్వామి గారు, హైదరాబాద్, వీరి తల్లిగారు కీ॥శే॥ సావిత్రి గారి జ్ఞాపకార్థం, యిదివరలో ఇచ్చిన దానికి అదనముగా |
| 2. | రూ. 10,000-00 | శ్రీమతి పి. లక్ష్మి ప్రభాకర్ గారు, హైదరాబాద్, వీరి పుట్టినరోజు సందర్భముగా |
| 3. | రూ. 25,000-00 | శ్రీమతి గెడ్డం కృష్ణవేణి గారు, పాయకరావుపేట, వీరి భర్త గారు కీ॥శే॥ శ్రీ సన్యాసిరావు గారి ఆత్మశాంతి కోరుతూ |
| 4. | రూ. 5,000-00 | శ్రీ కొత్తపల్లి సుబ్రహ్మణ్యం గారు, విశాఖపట్నం, వీరి తండ్రి గారు కీ॥శే॥ కొత్తపల్లి సీతాపతిరావు గారి జ్ఞాపకార్థం |
| 5. | రూ. 5,000-00 | శ్రీ కొత్తపల్లి సుబ్రహ్మణ్యం గారు, విశాఖపట్నం, వీరి తల్లి గారు కీ॥శే॥ కొత్తపల్లి విజయలక్ష్మి గారి జ్ఞాపకార్థం |
| 6. | రూ. 5,000-00 | శ్రీమతి కె.సుబ్బలక్ష్మి గారు, శ్రీమతి డి.సత్యవతి గారు, శ్రీమతి ఎమ్.విజయ లక్ష్మి గారు, & శ్రీమతి ఎమ్. సరోజ గార్లు, ఏలేశ్వరము, వీరి తల్లిగారు కీ॥శే॥ లక్ష్మీనరసమ్మ గారు, తండ్రి గారు కీ॥శే॥ నంబూరి పెదసుబ్బారావు గార్ల జ్ఞాపకార్థము. |
| 7. | రూ. 45,000-00 | శ్రీమతి సూరాబత్తుల ఆదిలక్ష్మి గారు, రాజమండ్రి, వీరి భర్త గారు కీ॥శే॥ గౌరీశంకర్ గారి జ్ఞాపకార్థం, ఆత్మశాంతి కోరుతూ యిదివరలో యిచ్చినదానికి అదనముగా |
| 8. | రూ. 50,000-00 | శ్రీ సూరాబత్తుల శ్రీకృష్ణ గారు, రాజమండ్రి, వీరి తండ్రి గారు కీ॥శే॥ సూరాబత్తుల గౌరీశంకర్ గారి జన్మదిన జ్ఞాపకార్థం |
| 9. | రూ. 15,000-00 | శ్రీ పి.వి.వి. భగవాన్ గారు (Ele. H.M), శ్రీ శాంతి ఆశ్రమము, వీరి తల్లి గారు కీ॥శే॥ పుప్పాల రాఘవమ్మ గారి సంస్మరణ దినం (ఒకరోజు భోజనాల నిమిత్తం) |
| 10. | రూ. 50,000-00 | శ్రీ గొల్లపూడి నాగేశ్వరరావు గారు, శ్రీ శాంతి ఆశ్రమం, వీరి జన్మదిన తారీఖు ప్రతీ సం॥ డిసెంబర్ 17వ తేదీన అన్నదానం |
| 11. | రూ. 10,000-00 | శ్రీమతి వింజరపు సూరాయమ్మ గారు, ఎ.కె.మల్లవరం వీరి ఆయురారోగ్యభాగ్యములు కోరుతూ |
| 12. | రూ. 5,000-00 | శ్రీ గజ్జరపు వేంకట సుబ్బారావు గారు, శ్రీమతి బుల్లమ్మాయి గార్లు, వెలగతోడు, వీరి ఆయురారోగ్యభాగ్యములు కోరుతూ |
| 13. | రూ. 5,000-00 | శ్రీమతి నరహరి నాగశ్వరమ్మ గారు, విశాఖపట్నం, వీరి భర్త గారు కీ॥శే॥ నరహరి నరసింహారావు గారి జ్ఞాపకార్థం |
| 14. | రూ. 10,000-00 | శ్రీఫణి కుమార్ పుప్పాల & శ్రీమతి సౌమ్య పుప్పాల వీరి కుమార్తె చి॥ దీత్య గారి పుట్టినరోజు |
| 15. | రూ. 15,000-00 | శ్రీ పెద్దిరెడ్డి గంగాధరరావు గారు, S/o. సత్తిరాజు గారు, వీరి కుమార్తె చి॥ సత్యశివ అభిఘ్న పుట్టినరోజు సందర్భముగా యిదివరలో కట్టినదానికి అదనముగా |

## విరాళము

| | | |
|---|---|---|
| 1. | రూ. 4,100-00 | శ్రీ చింతపల్లి దినేష్‌రెడ్డి గారు, శ్రీమతి అంజనీ కృష్ణ గారు, రమణయ్యపేట వీరి కుమార్తె చి॥ నాగసూర్య లక్ష్మి గారి పుట్టినరోజు |
| 2. | రూ. 2,000-00 | డా॥ సాయి ప్రసాద్ గారు, గుడివాడ |
| 3. | రూ. 1,000-00 | శ్రీ చొప్పెర్ల వేంకటేశ్వరరావు గారు, శ్రీ శాంతి ఆశ్రమము, క్షీరాబ్ధి ద్వాదశి సందర్భముగా అన్నదానము |
| 4. | రూ. 2,000-00 | శ్రీ జి.వి.యస్. చౌదరి గారు, శ్రీమతి జి.యస్. మహాలక్ష్మి గార్లు, శ్రీ శాంతి ఆశ్రమం, వీరి మనుమరాలు శ్రీమతి శివకిరణ్ సౌమ్య గారు, శ్రీ వినయ్ బాబు గార్ల రెండవ సం॥రం పెండ్లి వార్షికోత్సవము సందర్భముగా |
| 5. | రూ. 2,000-00 | శ్రీమతి కె. ఉమా శాంత కుమారి గారు, భీమవరం |



| | | |
|---|---|---|
| 6. | రూ. 2,000-00 | శ్రీ మండపాటి సత్యనారాయణరాజు గారు, పిఠాపురం |
| 7. | రూ. 1000-00 | శ్రీ ఉదయ భాస్కర గారు, కాకినాడ |
| 8. | రూ. 3,000-00 | శ్రీ కిశోర్ గారు, కూనూరు (తమిళనాడు) |
| 9. | రూ. 3,000-00 | శ్రీ నారాయణ గారు, కీ॥శే॥ లక్ష్మి మహాదేవన్ గారి జ్ఞాపకార్థము |
| 10. | రూ. 5,000-00 | శ్రీ బి. రవిరావు గారు, శ్రీమతి మనోరమ గారి 100వ పుట్టినరోజు |
| 11. | రూ. 6,000-00 | శ్రీమతి జె. రాజేశ్వరి గారు, W/o. శ్రీ జె.ఎ. శాస్త్రి గారు, సికింద్రాబాద్ వీరి తండ్రి గారు & తల్లి గారు జ్ఞాపకార్థం అన్నదానం |
| 12. | రూ. 3,000-00 | శ్రీ కె.ఆర్. గురు బాలన్ గారు, చెన్నై వీరి పుట్టినరోజు సందర్భముగా |

## అన్నదానం - వస్త్రదానం

### పూజ్యమాతాజీ జన్మదినము సందర్భముగా

| | | |
|---|---|---|
| 1. | రూ. 1,116-00 | శ్రీ ఎమ్. నందకుమార్ గారు, శాంతి ఎయిడెడ్ హైస్కూల్, శ్రీ శాంతి ఆశ్రమం |
| 2. | రూ. 3,000-00 | శ్రీ మురాల సూర్యనారాయణ రాజారావు గారు, శ్రీమతి గెడ్డం అరుణ కుమార్ గారు, కాకినాడ |
| 3. | రూ. 5,000-00 | శ్రీ ఎస్. గణపతిరావు గారు, రాజమండ్రి |
| 4. | రూ. 5,000-00 | మిస్టర్ ఎన్. శివకుమార్ గారు, ఈరోడ్ (తమిళనాడు) |
| 5. | రూ. 1,120-00 | శ్రీ డి.వి.ఆర్. ఆంజనేయులు గారు, విశాఖపట్నం |
| 6. | రూ. 1,000-00 | శ్రీమతి ఆర్. రమాదేవి గారు, వేళంగి |
| 7. | రూ. 2,000-00 | శ్రీ ఐ. కేశవరావు గారు, శ్రీమతి విజయలక్ష్మి గారు, శ్రీ శాంతి ఆశ్రమం |
| 8. | రూ. 2,000-00 | శ్రీ సి.హెచ్. నగేష్ గారు, S/o. శ్రీమతి అనసూయమ్మ గారు, హైదరాబాద్ |
| 9. | రూ. 1,000-00 | శ్రీమతి దాసరి శేషారత్నం గారు, శ్రీ శాంతి ఆశ్రమం |
| 10. | రూ. 1,001-00 | శ్రీ శ్రీనివాసరావు గారు & శ్రీమతి సీత గారు (టీచర్లు) |
| 11. | రూ. 1,000-00 | శ్రీ రమణానందగిరి గారు, విశాఖపట్నం |
| 12. | రూ. 1,120-00 | శ్రీ పి. సత్తిబాబు గారు, శ్రీ శాంతి ఆశ్రమం |
| 13. | రూ. 1,000-00 | శ్రీ కె. సత్యనారాయణ గారు, టీచరు, శ్రీ శాంతి ఆశ్రమం |
| 14. | రూ. 1,000-00 | శ్రీ శివకుమార్ గారు, శ్రీ శాంతి ఆశ్రమం |
| 15. | రూ. 2,002-00 | శ్రీ పి.వి.వి. భగవాన్ గారు (ఎలిమెంటరీ హెచ్.ఎమ్.), శ్రీ శాంతి ఆశ్రమం |
| 16. | రూ. 5,000-00 | శ్రీ కొల్లి ప్రసాద్ గారు, శ్రీమతి సుబ్బలక్ష్మి గార్లు, కాకినాడ |
| 17. | రూ. 1,120-00 | శ్రీ వై. శేషగిరిరావు గారు, శ్రీమతి మనోరమ గారు, కాకినాడ |
| 18. | రూ. 2,116-00 | శ్రీ రొంగల సూర్యనారాయణ గారు, శ్రీ శాంతి ఆశ్రమం |
| 19. | రూ. 1,001-00 | శ్రీమతి సూరాబత్తుల ఆదిలక్ష్మి గారు, శ్రీ శాంతి ఆశ్రమం |
| 20. | రూ. 2,000-00 | పూజ్యశ్రీ జపానందస్వామి గారు, శ్రీ శాంతి ఆశ్రమం |
| 21. | రూ. 2,000-00 | శ్రీమతి పైండా రజని గారు, శ్రీ శాంతి ఆశ్రమం |
| 22. | రూ. 5,000-00 | శ్రీమతి కె.జె. రమణి గారు, విశాఖపట్నం |
| 23. | రూ. 1,000-00 | శ్రీ ఎ. ప్రకాశరావు గారు (టీచరు), శ్రీ శాంతి ఆశ్రమం |
| 24. | రూ. 5,000-00 | శ్రీ పి.వి.వి. రెడ్డినాయుడు గారు, నాశిక్ |
| 25. | రూ. 5,025-00 | శ్రీ వాసిరెడ్డి రామచంద్రరావు గారు, పెరికిటీ (వయా) ఆర్మూరు |
| 26. | రూ. 5,000-00 | డా॥ పి.పి.ఆర్. విఠల్ గారు, భీమవరం |